నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ రీజియన్
శుక్రవారం | డిసెంబర్ 22,2023 | www.navatelangana.com

కల్మల్ చెరువు గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలి



నవతెలంగాణ-గరిడేపల్లి

మండలంలోని కల్మల్ చెరువు గ్రామానికి బస్సు సౌకర్యం పునరుద్ధరించాలని గురువారం మిర్యాలగూడ బస్ డిపో అసిస్టెంట్ మేనేజర్ సంధ్యారాణికి సర్పంచ్ మూలగుండ్ల విజయ సీతారాం రెడ్డి వినతిపత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ.. గ్రామానికి ప్రతిరోజు మూడు ట్రిప్పుల బస్సు సౌకర్యం కల్పించాలని విద్యార్థులకు వృద్ధులకు గ్రామ ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బచ్చలకూరి మట్టయ్య,మూలగుండ్ల సీతారాంరెడ్డి, మీసాలయోహాన్ ,బాలస్వామి , నరేష్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రి సీతక్కను సన్మానించిన ఉపేందర్ రెడ్డి


నవతెలంగాణ- ఆలేరు టౌన్



రాష్ట్ర గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి దానసరి సీతక్కను మంత్రి చాంబర్‌లో గురువారం టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. శాలువాతో ఘనంగా సన్మానించారు. పూల బొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. గ్రామీణ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు.

ఇక పార్లమెంట్ పోరు..!

- నల్లగొండ నుంచి సోనియా..?
- భువనగిరి నుంచి మోడీ ?
- ఉమ్మడి జిల్లా నుంచి అగ్ర నేతల పోటీ
- అదిష్టానంపై వత్తిడి చేస్తున్న నాయకత్వం
- అగమ్యగోచరంగా ఆశావహుల పరిస్థితి



మరో రెండు నెలల్లో రానున్న పార్లమెంట్ ఎన్నికల పోరు ఉమ్మడి నల్లగొండ జిల్లాలో రాజకీయంగా హోరెత్తిస్తోంది. అసెంబ్లీ ఎన్నికల వేడి తగ్గకుండానే పార్లమెంట్ ఎన్నికలు రానుండడంతో ఎవరి నోటా విన్న రాజకీయ చర్చే సాగుతోంది. స్థానిక సంస్థల్లోఅయినా సర్పంచ్‌ల పదవీకాలం వచ్చే ఏడాది ఫిబ్రవరి 1 తో ముగుస్తుంది. ఆ లోపు సర్పంచ్‌ల ఎన్నికలు జరపాల్సి ఉన్నప్పటికీ సార్వత్రిక పార్లమెంట్ ఎన్నికలు ఒక నెల ముందే రానుండడంతో సర్పంచ్ ఎన్నికలను రాష్ట ప్రభుత్వం వాయిదా వేస్తున్నట్టు సమాచారం. కాగా పార్లమెంటు ఎన్నికలకు కాంగ్రెస్, బీజేపీ, బీఆర్‌ఎస్, వామపక్ష పార్టీలు సన్నద్ధం అవుతున్నాయి. ఈ నేపథ్యంలోనే పార్లమెంట్ స్థానాలకు ఇన్‌చార్జ్‌లను నియమించారు. పార్టీల బలబలాలను బలహీనతలు, బేరీజు వేసుకుంటూ వాటిని అధిగమించేందుకు ఇప్పటినుంచే కసరత్తు మొదలు పెట్టారు. దీంతో దక్షిణ తెలంగాణలో తమ పార్టీ ప్రాభల్యాన్ని పెంచుకునేందుకు ఎత్తులు పైఎత్తులు వేస్తున్నారు. ఎలాగైనా ఈ ఎన్నికల్లో అగ్రనేతలతో పోటీ చేయించి అత్యధిక మెజార్టీ సాధించడంతో దేశవ్యాప్తంగా ప్రభావం చూపాలనే ఆలోచనలో ఆ పార్టీల నాయకత్వం ఆలోచనలు చేస్తున్నట్టు సమాచారం. ఈ నేపథ్యంలో ఈ ఎన్నికల్లో పోటీ చేసేందుకు సిద్ధమైన ఆశావహుల పరిస్థితి ఏమిటని చర్చ నడుస్తోంది. ఏది ఏమైనప్పటికీ పార్లమెంటు ఎన్నికల్లో అగ్రనేతలు పోటీ చేసి ఉమ్మడి నల్లగొండ జిల్లా రాజకీయ చరిత్రను మారుస్తారా ? లేదా ? స్థానికులకే అవకాశం ఇస్తారా ? అనే విషయం వేచి చూడాలి.

నవతెంగాణ-మిర్యాలగూడ

దక్షిణ తెలంగాణలో ఆయా పార్టీలకు కీలకంగా ఉన్న ఉమ్మడి నల్లగొండ జిల్లా ఇప్పుడు పార్లమెంటు ఎన్నికలకు కేంద్రంగా మారింది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఉన్న రెండు పార్లమెంటు స్థానాల నుంచి కాగ్రెస్ బీజేపీ తరపున అగ్రనేతలను పోటీలో దించేందుకు రాష్ట్ర నాయకత్వం విశ్వ ప్రయత్నాలు చేస్తోంది. కాంగ్రెస్ పార్టీ ఇప్పటికే కాంగ్రెస్ ఎఫైర్స్ కమిటీ సమావేశం నిర్వహించి తెలంగాణలోని 17 పార్లమెంటు నియోజకవర్గాలకు ఇన్‌చార్జ్‌లను నియమించింది. అందులో భాగంగా నల్లగొండ స్థానానికి మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి, భువనగిరి స్థానానికి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిలను ఇన్‌చార్జులుగా నియమించారు. వీరితో పాటూ తెలంగాణ నుంచి సోనియా గాంధీ పోటీ చేయాలని ఏకగ్రీవ తీర్మాణం చేసి హైకమాండ్ కు పంపారు. గతంలో మెదక్ పార్లమెంట్ నుంచి ఇందిరాగాంధి పోటీ చేసిన విషయాన్ని గుర్తు చేస్తూనే.. మెదక్ లేదా నల్లగొండ నుంచి సోనియా గాంధీ పోటీ చేయాలనే ప్రతిపాధన పెట్టారు. మెదక్ జిల్లాలో కాంగ్రెస్ గాలి అంతగా వీయకపోవడంతో అక్కడి నుంచి పోటీ చేస్తే మెజారిటీ తగ్గినా ఒకవేళ ఓడిపోయినా పార్టీకి నష్టం జరుగుతుందనే ఆలోచనలో ఉన్నారు. అదే నల్లగొండ నుంచి పోటీ చేస్తే అత్యధిక మెజార్టీ వస్తుందని గత అసెంబ్లీ ఎన్నికల్లో ఆరుగురు కాంగ్రెస్ సభ్యులు అత్యధిక మెజార్టీతో గెలిచారని అదంతా కాంగ్రెస్‌కు కలిసి వస్తుందనే భావనలో ఉన్నారు. అప్పటికీ పోటీ చేసే ఆలోచన లేకపోతే కనీసం రాజ్యసభకైనా ప్రాతినిధ్యం వహించేలా రాష్ట్ర నాయకత్వం సోనియాపై వత్తిడి తీసుకొస్తున్నట్టు సమాచారం.

భువనగిరి నుంచి మోడీ ?

భువనగిరి పార్లమెంటునుంచి ప్రధానమంత్రి నరేంద్ర మోదీని బరిలోకి దించాలని బీజేపీ అగ్రనాయకత్వం ఆలోచన చేస్తున్నట్టు సమాచారం ఇప్పటికే నియోజకవర్గాల వారీగా పథాధికారులను బీజేపీ నియమించింది. దక్షిణ తెలంగాణలో బీజేపీ బలం పుంజుకోవాలంటే మోడీని తెలంగాణ నుంచి పోటీ చేయించాలని ఆ రాష్ట్ర పార్టీ ఏకగ్రీవంగా తీర్మాణించినట్టు సమాచారం. త్వరలోనే ఈ విషయాన్ని మోడీకి వివరించి ఒప్పించేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్టు సమాచారం. మొదట కరీంనగర్ నుంచి మోడీని బరిలోకి దించాలని భావించిన రాష్ట్ర పార్టీ మరో స్థానమైన భువనగిరిపై కూడా ఆలోచన చేస్తున్నట్టు సమాచారం. ప్రధానంగా ఇక్కడి నుంచి బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి మురళీదర్ రావు పోటీ చేయాలని భావిస్తుండగా.. ఆ విషయాన్ని ఆయన ఇప్పటికే అధిష్టానానికి చెప్పినట్టు సమాచారం. ఒకవేళ మోడీ పోటీ చేసేందుకు అంగీకరిస్తే తన స్థానాన్ని మార్చుకునేందుకు సిద్ధంగా ఉన్నట్టు తెలుస్తుంది. కాగా మోడీ ప్రస్తుతం ఉత్తరప్రదేశ్‌లోని వారణాసి నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. దానితోపాటూ తెలంగాణలోని కరీంనగర్ లేదా భువనగిరిలో ఏదో ఒక స్థానం నుంచి పోటీ చేసేందుకు సిద్ధం అవుతున్నట్టు సమాచారం.

ఆశావహుల పరిస్థితి ఏంటి ?

ఉమ్మడి జిల్లాలోని నల్లగొండ భువనగిరి పార్లమెంట్ స్థానాల్లో అనేక మంది పోటీ చేసేందుకు సిద్ధపడుతున్నారు. కాంగ్రెస్ నుంచి నల్లగొండ స్థానానికి మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి, అతని తనయుడు రఘువీర్ రెడ్డి, సూర్యాపేట నుంచి ఎమ్మెల్యే టికెట్ ఆశించిన పటేల్ రమేష్ రెడ్డిలు ప్రధానంగా పోటీ పడుతున్నారు. జానారెడ్డికి అంగ, ఆర్థిక, రాజకీయబలం ఉంది. అతనికి కాకపోతే అతని కొడుకుకి టికెట్ ఇవ్వాలని బలంగా కోరుకునే అవకాశం ఉంది. ఈ కోణంలోనే అసెంబ్లీ ఎన్నిల్లో అధిష్టానం మాటకు కట్టుబడి మిర్యాలగూడ ఎమ్మెల్యే టికెట్ వదులుకున్నట్టు ప్రచారం జరుగుతోంది. అదే విధంగా అగ్రనేతల హామీతో పోటీని విరమించుకున్న పటేల్ రమేష్ రెడ్డి ఎలాగైనా తనకు ఎంపీ టికెట్ ఇవ్వాలని పట్టుబడుతున్నట్టు సమాచారం. ముఖ్యంగా సీఎం రేవంత్‌రెడ్డికి ప్రధాన అనుచరునిగా పేరున్నందున ఇతని పేరును పరిశీలిస్తున్నట్టు సమాచారం. వీరితో పాటూ మండలి చైర్మన్ గుత్తాసుఖేందర్ రెడ్డి తనయుడు గుత్తా అమిత్ రెడ్డి కాగ్రెస్, బీఆర్‌ఎస్ టికెట్ కోసం విశ్వప్రయత్నాలు చేస్తున్నట్టు సమాచారం. ఇప్పటికే ఈ విషయాన్ని కాంగ్రెస్ అగ్రనాయకుల దృష్టికి తీసుకెళ్లినట్టు ప్రచారం జరుగుతోంది. కాంగ్రెస్ కాకపోతే బీఆర్‌ఎస్ నుంచి ఎలాగైనా టికెట్ సంపాదించాలని విశ్వప్రయత్నాలు చేస్తున్నారు. ఇదేస్థానం నుంచి బీజేపీ తరపున బండారు ప్రసాద్, ప్రేమేందర్ రెడ్డి ప్రధానంగా పోటీ పడుతున్నారు. భువనగిరి విషయానికొస్తే కాగ్రెస్ తరపున కోమటిరెడ్డి వెంకటరెడ్డి భార్య కోమటిరెడ్డి లక్ష్మి, మాజీ ఎంపీ మధుయాష్కిగౌడ్ పోటీపడుతున్నారు. బీజేపీ తరపున మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్, జాతీయ నాయకులు గూడూరు నారాయణరెడ్డి, మురళీధర్ రావు ప్రధానంగా పోటీ పడుతున్నారు. అగ్రనేతలు ఈ రెండు స్థానాల నుంచి పోటీ చేస్తే ఆశావహుల పరిస్థితి అగమ్యగోచరమే.



కీటక జనిత వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- కలెక్టర్ హనుమంతు కే జెండగే

నవతెలంగాణ-భువనగిరిరూరల్

కీటక జనిత వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ప్రజల ఆరోగ్యం పట్ల క్షేత్రస్థాయిలో అవగాహనా కార్యక్రమాలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ హనుమంతు కే జెండగే వైద్యాధికారులకు సూచించారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వైద్యాధికారులు, హెల్త్ సూపర్వైజర్లు, మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్, మల్టీపర్పస్ హెల్త్ అసిస్టెంట్లకు నిర్వహించిన కీటకజనిత వ్యాధుల నివారణ శిక్షణ కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో ప్రజల ఆరోగ్య సంరక్షణ పట్ల, కీటక జనిత వ్యాధుల నివారణపై అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. మలేరియా కేసులు గుర్తించినప్పుడు ఫీవర్‌సర్వే నిర్వహించాలని, కేసుకు సంబంధించి దగ్గర ఉన్న కుటుంబ సభ్యుల రక్తం నమూనాలు సేకరించాలని, చుట్టుపక్కల ఇళ్లలో కూడా ఫీవర్ సర్వే నిర్వహించాలని, దోమలు ఉండే ప్రదేశాలలో యాంటీ లార్వా మందులతో నియంత్రించాలని, ఇండోర్ స్ప్రే, అవుట్‌డోర్ స్ప్రే కార్యక్రమాలను చేపట్టాలని, చెరువులు కుంటలలో యాంటి లార్వా చర్యలు చేపట్టాలని, వాడకం లేని నీరు ఉన్న ప్రాంతాలలో కెమికల్స్ స్ప్రేచేసి నియంత్రించాలని సూచించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో వైద్యశాఖ (శిక్షకులు) అసిస్టెంట్ డైరెక్టర్లు విజయ్ కుమార్, నాగయ్య, జిల్లా వైద్య అధికారి డాక్టర్ పరిపూర్ణాచారి, జిల్లా మలేరియా అధికారి డాక్టర్ వినోద్, డాక్టర్ యశోద, డాక్టర్ పాపారావు, డాక్టర్ సుమన్, వైద్య అధికారులు పాల్గొన్నారు.



నేడు నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

నవతెలంగాణ-సూర్యాపేట

పార్లమెంట్ సభ్యులను అప్రజాస్వామికంగా సస్పెండ్ చేసిన కేంద్ర బిజెపి ప్రభుత్వ నియంతృత్వ చర్యలకు నిరసనగా శుక్రవారం 22 న దేశవ్యాప్తంగా జరిగే నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సీపీఐ(ఎం)జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి, సీపీఐ జిల్లా నాయకులు బూర వెంకటేశ్వర్లు, సీపీఐ ఎంఎల్ ప్రజా పంద జిల్లా నాయకులు పేర్ల నాగయ్య, సీపీఐ ఎంఎల్ న్యూ డెమోక్ర జిల్లా నాయకులు పుల్లూరి సింహాద్రి, బహుజన శ్రామిక రాజ్యం రాష్ట్ర కన్వీనర్ చామకూరి నర్సాగౌడ్ పిలుపునిచ్చారు. గురువారం స్థానిక మల్లు వెంకట నరసింహారెడ్డి భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఇటీవల పార్లమెంట్ లో చోటు చేసుకున్న పొగ బాంబు ఘటనపై సమగ్ర చర్చ జరగాలని డిమాండ్ చేశారు. ఈ దాడికి పాల్పడిన దుండగులను కఠినంగా శిక్షించాలని కోరారు. పార్లమెంటుకే రక్షణ లేకపోతే సామాన్య ప్రజలకు రక్షణ ఎలా ఉంటుందని ప్రశ్నించారు. దీనిపై స్పష్టమైన సమాధానం చెప్పకుండా ప్రతిపక్ష పార్టీల నోరు నొక్కిందుకు బీజేపీ ప్రభుత్వం ప్రయత్నిస్తుందని ఆరోపించారు. బీజేపీ వైఖరి ఎండగడుతూ ప్రశ్నిస్తున్న 141 మంది పార్లమెంటు సభ్యులను సస్పెండ్ చేయడాన్ని వామపక్షాలు తీవ్రంగా ఖండిస్తున్నాయన్నారు. దేశ చరిత్రలో ఎప్పుడు లేని విధంగా పార్లమెంటులో బీజేపీ నిరంకుశంగా వ్యవహరించడాన్ని వ్యతిరేకిస్తూ నిరసనలు తెలియజేయాలని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోలిశెట్టి యాదగిరిరావు, మట్టిపల్లి సైదులు, జిల్లా కమిటీ సభ్యులు వీరబోయిన రవి, చిన్నపంగా నరసయ్య, వామపక్ష పార్టీల నాయకులు ఎర్ర అఖిల్,వజ్జ శ్రీనివాస్, భరత్, రామోజీ తదితరులు పాల్గొన్నారు.



మారుమూల గ్రామాలకు మహాలక్ష్మి బస్సు

- నవతెలంగాణ ఎఫెక్ట్
- ఆనందం వ్యక్తం చేస్తున్న ప్రయాణికులు

నవ తెలంగాణ -నల్లగొండ టౌన్

రెండు సంవత్సరాల పాటు ప్రపంచాన్ని గడగడ లాడించిన కరోనా వైరస్ కారణంగా మారుమూల ప్రాంతాలకు వెళ్లే బస్సులను ఆర్టీసీ అధికారులు నిలిపివేయడంతో అప్పటినుండి ఆ గ్రామాల ప్రయాణికులు, విద్యార్థులు ప్రయివేటు వాహనాలను ఆశ్రయిస్తున్నారు. కరోనా తగ్గడంతో తిరిగి మా గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించాలని విద్యార్థులు, రాజకీయ నాయకులు పలుమార్లు అధికారులను కోరిన బస్సులు నడపలేదు. ఇటీవల తెలంగాణ రాష్ట్రంలోకొత్తగా ఏర్పాటైన కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం సౌకర్యాన్ని మహాలక్ష్మి పథకం కింద ప్రవేశపెట్టింది. దీంతో రాష్ట్రంలోని అనేక గ్రామాలు, పట్టణాలు, తండాల ప్రజలు ఆ సౌకర్యాన్ని వినియోగించుకొని చార్జీలు లేకుండా ప్రయాణిస్తున్నారు. ఈ పథకం వల్ల తమకు ఎంతో లబ్ధి కలుగుతుందని ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు. అయితే, నల్లగొండ జిల్లాలోని అనేక గ్రామాలు, తండాల మహిళలు మాత్రం ఈ పథకానికి దూరమవుతున్నారు. దీనికి కారణం ఆ గ్రామాలు, తండాలకు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించకపోవడమే. ఇప్పటికైనా ప్రభుత్వం తమ ప్రాంతాలకు ఆర్టీసీ బస్సులు నడిపి తమను పథకానికి అరులు చేయాలని మహిళలు కోరడంతో బుధవారం నవ తెలంగాణ దినపత్రిక మహాలక్ష్మి మాకేది అని శీర్షికను ప్రచురించింది. దీంతో అధికారులు వెంటనే స్పందించి కనగల్ మండలంలోని పగిడిమర్రి, దొరెపల్లి, రేగట్టె, నల్లగొండ మండలంలోని గుండ్లపల్లి, శని గూడెం, నర్సింగ్ బట్ల, తిప్పర్తిమండలంలోని పజ్జూరు, ఎల్లమ్మగూడెం, మామిడాల గ్రామాలకు పల్లె వెలుగు బస్సులను పునరుద్ధరించారు. దీంతో ఆయా గ్రామాల ప్రజలు, విద్యార్థులు ఆనందం వెల్లబుచుతున్నారు.

పార్లమెంట్ సభ్యుల సస్పెన్షన్‌పై నేడు నిరసన కార్యక్రమాలు

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎమ్‌డి.జహంగీర్

నవతెలంగాణ-చౌటుప్పల్



పార్లమెంట్‌లో భద్రతాలోపం వల్ల ఆగంతకులు బీజేపీ ఎంపీ సహకారంతో పార్లమెంట్‌లోకి ప్రవేశించి పొగ గొట్టాలను విడవడం వల్ల పార్లమెంట్ భద్రతకే భంగం కలిగిందని, దీనిపై అధికార బీజేపీ ప్రభుత్వం సమాధానం చెప్పాలని ప్రశ్నించిన 143 మంది పార్లమెంట్ సభ్యుల సస్పెన్షన్ ఖండిస్తూ సీపీఐ(ఎం), వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో నేడు జిల్లావ్యాప్తంగా నిర్వహించ తలపెట్టిన నిరసన కార్యక్రమాలను జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎమ్‌డి.జహంగీర్ పిలుపునిచ్చారు. గురువారం చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని కందాల రంగారెడ్డి స్మారక భవనంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎమ్‌డి.పాషా అధ్యక్షతన ఆ పార్టీ మున్సిపల్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జహంగీర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. భారతదేశ పార్లమెంట్ చరిత్రలోనే భద్రతాలోపం వల్ల ఆగంతకులు పార్లమెంట్ లోపలికి ప్రవేశించి, పార్లమెంట్ వ్యవస్థను నిర్వీర్యం చేసే విధంగా అధికార పార్టీ ఎంపీ దీనికి సహకరించడం రాజ్యాంగ విలువలు హరించివేస్తున్నాయని ప్రత్యక్షంగా కనిపిస్తుందన్నారు. దీనికి బీజేపీ ప్రభుత్వం సమాధానం చెప్పాలని, దీనిపై కనీసం ప్రధానమంత్రి నోరు విప్పకుండా, ప్రశ్నించిన ప్రతిపక్ష నాయకులను సస్పెండ్ చేయడం దారుణమన్నారు. బీజేపీ పరిపాలనలో అనేక రకాల హింసాత్మక ఘటనలు రోజురోజుకు పెరుగుతున్నాయని విమర్శించారు. ఈ నేపథ్యంలో జిల్లావ్యాప్తంగా నేడు నిరసన కార్యక్రమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు దోనూరి నర్సిరెడ్డి, మున్సిపల్ కార్యదర్శి బండారు నర్సింహా, జిల్లాకమిటీ సభ్యులు గడ్డం వెంకటేశ్, మున్సిపల్ కార్యదర్శివర్గ సభ్యులు దండ అరుణ్‌కుమార్, ఆకుల ధర్మయ్య, గోపగోని లక్ష్మణ్, నాయకులు ఉష్కాగుల రమేశ్, గోశిక స్వామి, కరుణాకర్, ఉష్కాగుల శ్రీను, చీకూరి ఈదయ్య, ఎర్ర ఊషయ్య, ఎమ్‌డి.ఖయ్యూమ్ పాల్గొన్నారు.

నోటుబుక్స్ పంపిణీ



నవతెలంగాణ-భువనగిరిరూరల్

భువనగిరి మండలంలోని వడపర్తి గ్రామంలో కోమటిరెడ్డి వెంకటరెడ్డి కుమారుడు కోమటిరెడ్డి ప్రతీక్ రెడ్డి 12 వ వర్థంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎలిమినేటి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నోట్‌బుక్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టి పిసిసి ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్, మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ సిరికొండ శివకుమార్, మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ షానూర్, ఎన్ ఎస్ యు ఐ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి శరత్ గౌడ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజ్ కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కదులుతున్న 'భూముల మాయం' డొంక

- నవతెలంగాణ కథనానికి స్పందన
- ప్రభుత్వ భూముల అక్రమాలపై విచారణ
- రికార్డులు పరిశీలిస్తున్న అధికారులు
- ప్రత్యేక బృందాలతో దర్యాప్తు
- నివేదిక సమర్పించేందుకు అధికారులు సిద్ధం



నవతెలంగాణ-మిర్యాలగూడ

ప్రభుత్వ భూముల అక్రమాలపై రెవెన్యూ అధికారులు స్పందించారు. నల్గొండ జిల్లా మిర్యాలగూడలో ప్రభుత్వ భూముల మాయంపై ఇటీవల నవ తెలంగాణలో వార్తా కథనం ప్రచురితమైంది. ఈ కథనం జిల్లా వ్యాప్తంగా చర్చాంచనియంగా మారడంతో జిల్లా అధికారులు స్పందించారు. జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం జాయింట్ కలెక్టర్ విచారణ ప్రారంభించారు. కథనం ఆధారంగా రెవెన్యూ అధికారులు వివరాలు సేకరిస్తున్నారు. ప్రభుత్వ భూముల కబ్జాపై రికార్డులను పరిశీలించి అక్రమాలను వెలుగులోకి తీసుకొస్తున్నారు. అధికారులు దర్యాప్తు వేగవంతం చేయడంతో ప్రభుత్వ భూముల కబ్జాలపై డొంక కదులుతుంది. మిర్యాలగూడ పట్టణంలోని ఇందిరమ్మ కాలనీ శివారులో సర్వేనెంబర్ ఐదులో 10.14 ఎకరాల ప్రభుత్వ భూమి ఉండగా దానిని 14.40 ఎకరాలుగా పెంచారు. ఏకంగా భూమి విస్తీర్ణం పెంచి రికార్డులు నమోదు చేయించుకుని ఇప్పుడు తమ భూములు ఉన్నాయంటూ ప్రభుత్వ భూములను కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. దీనిపై సమగ్రంగా వార్తా కథనం రావడంతో దాని ఆధారంగా పూర్తి వివరాలను సేకరిస్తున్నారు. సర్వే నెంబర్ ఐదు లో ఎవరెవరు పేరు మీద రికార్డులు ఉన్నాయి వారికి ఎప్పుడు కేటాయించారు..? ఎలా కేటాయించారు..? దానికి సంబంధించిన అసైన్మెంట్, అమెండ్మెంట్ ఏమైనా ఉన్నాయా..? పట్టా సర్టిఫికెట్లు ఏమైనా జారీ చేశారా చేస్తే ఏ కోణంలో చేశారు....? అనే విషయాలను రికార్డులు ఆధారంగా పరిశీలిస్తున్నారు. ఎవరెవరు ఏ సంవత్సరంలో రికార్డులో ఎక్కారు దానిని క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నారు. ఇప్పటికే స్పెషల్ బ్రాంచ్, విజిలెన్స్ అధికారులు క్షేత్రస్థాయిలో వివరాలు, ఆధారాలు సేకరించి ఉన్నత అధికారులకు సమర్పించారు. అందుబాటులో ఉన్న రికార్డుల ఆధారంగా ప్రభుత్వ భూముల కబ్జాపై సమగ్రంగా విచారణ జరిపి దానిపై వివరాలతో కూడిన నివేదికను రెవెన్యూ ఉన్నతాధికారులకు అందించేందుకు మిర్యాలగూడ రెవెన్యూ అధికారులు సిద్ధమవుతున్నారు. కబ్జాదారుల నుండి ప్రభుత్వ భూమిని కాపాడేందుకు ఉన్నతాధికారుల అనుమతి మేరకు త్వరలోనే చర్యలు చేపట్టనున్నట్లు సమాచారం. అక్రమార్కులను భూమి నుంచి ఖాళీ చేయించి ప్రభుత్వ భూమిని తమ ఆధీనంలోకి తీసుకోవాలని దానికి అనుగుణంగా చర్యలు చేపట్టేందుకు రెవెన్యూ అధికారులు సిద్ధమవుతున్నారు. ఏది ఏమైనాప్పటికీ నవతెలంగాణ లో వచ్చిన వార్త కథనం జిల్లా అధికారుల్లో చలనం తీసుకొచ్చింది.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సూర్యాపేట
శుక్రవారం | డిసెంబర్ 22. 2023 | www.navatelangana.com

స్కావెంజర్ల పోస్టులను వెంటనే భర్తీ చేయాలి



నవతెలంగాణ-చిలుకూరు

ప్రభుత్వ పాఠశాలల్లో స్కావెంజర్ల పోస్టులను వెంటనే భర్తీ చేయాలని సూర్యాపేట జిల్లా ఎస్టియు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బంధం వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు గురువారంమండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ గత ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో పరిశుభ్రంగా ఉంచే బాధ్యతను గ్రామ పంచాయతీలకు మునిసిపాలిటీలకు అప్పగించడం ద్వారా సరైన ఫలితాలు ఇవ్వలేదన్నారు పాఠశాలల బాత్రూములు అపరిశుభ్రత వాతావరణం దుర్గంధపూరితంగా ఉండి విద్యార్థులు ఉపయోగించుకునే పరిస్థితులు లేవని నూతన ప్రభుత్వం తక్షణమే స్కావెంజర్లను నియమించి విద్యార్థుల ఉపాధ్యాయులకు అసౌకర్యం కలగకుండా చూడాలని ప్రభుత్వాన్ని కోరారు ఈ కార్యక్రమంలో ఎస్ టి యు మండల అధ్యక్షులు ఎలగొండా శ్రీనివాస్ మండల ప్రధాన కార్యదర్శి సొరగాని లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ ఆవిర్భావ వేడుకలను జయప్రదం చేయండి

నవతెలంగాణ-నేరేడుచర్ల

ఈ నెల 26న సీపీఐ విర్భావ వేడుకలను పట్టణ మండల గ్రామ స్థాయిలలో అరుణ పతాకలను ఎగురవేసి ఘనంగా నిర్వహించాలని ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు ధూళిపాళధనుంజయ నాయుడు కోరారు. గురువారం నేరేడుచర్ల సీపీఐ కార్యాలయము ప్రజా భవన్‌లో ఆయన మాట్లాడుతూ 1925 డిసెంబర్ 26న కాన్పూర్లో ఆవిర్భవించినటువంటి పార్టీ, ఆవిర్భవించినాడే దున్నే వారికి భూమి కావాలని పార్టీ చెప్పడం, నాటి నుండి నేటి వరకు బడుగు బలహీన వర్గాల పేద ప్రజల కార్మిక కర్షకుల కోసం ఎన్నో పోరాటాలు చేసిన చరిత్ర కమ్యూనిస్టులదన్నారు. ఈ సమావేశంలో మండల సిపిఐ కార్యదర్శి యల్ల బోయిన సింహాద్రి, పట్టణ సిపిఐ కార్యదర్శి కత్తి శ్రీనివాస రెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు రావుల సత్యం, మహిళా సమాఖ్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఏ లక్ష్మి, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలక రాజు శ్రీను, ఏఐటీయూసీ పట్టణ అధ్యక్షుడు గోరుగంతం శ్రీనివాస్ పాల్గొన్నారు.

రాజుకుంటున్న పబ్లిక్‌క్లబ్ రాజకీయం

- లెక్కల్లో మోసాలు జరిగాయని ఆర్డీవోకు ఫిర్యాదు
- బాధ్యులపై విచారణ జరపాలని అధికార, ప్రతిపక్ష పార్టీల సభ్యులు డిమాండ్
- చర్చనీయాంశంగా మారిన క్లబ్ వ్యవహారం

నవతెలంగాణ-సూర్యాపేట



జిల్లా కేంద్రంలో పబ్లిక్ క్లబ్ రాజకీయం రాజుకుంటోంది. ప్రధానంగా పాత జాతీయ రహదారి కి, పాత వ్యవసాయ మార్కెట్ యార్డుకు , పాత బస్టాండ్ కు అనుకుని ఉన్న పబ్లిక్ క్లబ్ ఆదాయ పరంగా లక్షలు ఆర్జిస్తోంది. కాగా క్లబ్ కింద పాత బస్టాండ్ తో పాటు 48 షాపులు, పబ్లిక్ క్లబ్ ఫంక్షన్ హాలు తదితర ఆస్తులు ఉన్నాయి. వీటి ద్వారా క్లబ్ కు నెలకు రెండు లక్షలకు పైగానే ఆదాయం వస్తుంది. ఈ క్రమంలో ఆదాయం, లావాదేవీల విషయంలో మోసాలు, అవకతవకలు జరిగాయంటూ అధికార, ప్రతిపక్ష పార్టీలకు చెందిన క్లబ్ సభ్యులు గురువారం ఆర్డిఓ వీరబ్రహ్మ చారి కి లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేయడంతో పబ్లిక్ క్లబ్ లొల్లి మరోమారు బహిర్గతమైంది.కాగా గత 2014 లో బి.ఆర్.యస్ అధికారంలోకి వచ్చిన కొన్ని నెలల తర్వాత పబ్లిక్ క్లబ్ వ్యవహారం రచ్చ రచ్చ అయిన విషయం తెల్సిందే.ఇక అప్పటి నుండి అడపాదడపా క్లబ్ లెక్కపత్రాలపై సోషల్ మీడియా వేదికగా ప్రస్తుతం వరకు పలుమార్లు విమర్శలు వెల్లువెత్తుతునే ఉన్నాయి. కాగా ఈ క్రమంలో పరిశీలిస్తే 2009 లో ఆనాడు కాంగ్రెస్ పార్టీ నుండి మాజీ మంత్రి రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత పబ్లిక్ క్లబ్ కార్యదర్శిగా దామోదర్ రెడ్డి సన్నిహితుడు కొప్పుల వేణారెడ్డి కొనసాగుతూ వచ్చారు. అనంతరం 2014 లో జరిగిన ఎన్నికలో బి.ఆర్.యస్ పార్టీ ఎమ్మెల్యేగా గుంటకండ్ల జగదీశ్ రెడ్డి గెలుపొందారు.ఆ క్రమంలో పలు నామినేటెడ్ పదవుల్లో ఉన్న కాంగ్రెస్ నాయకులు స్వచ్ఛందంగా అయా పదవులకు రాజీనామాలు చేశారు.కాగా వేణా రెడ్డి మాత్రం బైలా ప్రకారం తనకు క్లబ్ కార్యదర్శిగా కొనసాగే హక్కు ఉందంటూ కోర్టును ఆశ్రయిస్తూ కార్యదర్శిగా కొనసాగిన విషయం తెలిసిందే.అనంతరం ఆనాడు అధికార పార్టీలో ఉన్న కట్కూరి గన్నారెడ్డి క్లబ్ కార్యదర్శిగా ఎన్నికయ్యారు. ఈ నియామకం చెల్లదంటూ వేణా రెడ్డి కోర్టుకు వెళ్లారు.అప్పుడు బ్యాంకులో ఉన్న 42 లక్షలు కోర్టు తీర్పు వచ్చేంత వరకు విడుదల చేసేది లేదని బ్యాంక్ అధికారులు ఆనాడు సీజ్ చేశారు.ఈ క్రమంలో క్లబ్ కు కూడా తాళం వేశారు.కొద్ది రోజుల తర్వాత గన్నారెడ్డి కార్యదర్శి గా కొనసాగారు.ఆ తర్వాత జరిగిన పరిణామాలలో పెద్దిరెడ్డి గణేష్ కార్యదర్శి గా కొనసాగుతూ వస్తున్నారు.కాగా గత కొంతకాలంగా క్లబ్ లో లెక్కల వ్యవహారం తో పాటు క్లబ్ లో గల ఫంక్షన్ హల్ లీజ్ కు సంబంధించిన 11 లక్షల రూపాయల వ్యవహారం వివాదాలకు కేంద్రంగా మారింది. అడపాదడపా ఈ వ్యవహారాల పై విమర్శలు వెల్లువెత్తుతునే ఉన్నాయి. పబ్లిక్ క్లబ్ లో గత కొన్ని సంవత్సరాల నుండి జరుగుతున్న అక్రమాలు, నిధుల దుర్వినియోగం, నిధుల స్వాహాపై విచారణ జరపాలని, పబ్లిక్ క్లబ్ సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేయాలని, ప్రస్తుత కమిటీని రద్దు చేసి నూతన కమిటీ ని నియమించాలని క్లబ్ మెంబర్స్ కొంతమంది బహిరంగంగా డిమాండ్ చేస్తూ వస్తున్నారు.కాగా ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం తెలిసిందే.దీంతో క్లబ్ వ్యవహారం తెరపైకి వచ్చింది. సభ్యుల మధ్య రాజకీయ వేడి రాజుకుంటుంది. పబ్లిక్ క్లబ్ కార్యవర్గం పై సమగ్ర విచారణ చేసి కార్యదర్శి, కోశాధికారులపై చర్యలు తీసుకోవాలని సీనియర్ సభ్యులు నూకల సుదర్శన్ రెడ్డి,బొల్లెద్దు దశరథ,బైరు శైలేందర్,శనగాని రాంబాబు గౌడ్ తదితరులు డిమాండ్ చేస్తున్నారు. పబ్లిక్ క్లబ్ కు ప్రతి నెలా దుకాణాల అద్దె, ఆడిటోరియం అద్దెల ద్వారా లక్షలాది రూపాయల ఆదాయం వస్తుందని, కాని ప్రస్తుత కార్యదర్శి అక్రమాలకు పాల్పడ్డారని, నిధులను స్వాహా చేయడంతో పాటు, క్లబ్ కు సంబంధం లేని కార్యక్రమాలు నిర్వహి%శీ%చి లక్షలాది రూపాయలు స్వాహా చేశారని వారు ఆరోపిస్తున్నారు. సమావేశాలు పెట్టకుండా ఆదాయం, ఖర్చులు చెప్పకుండా ఇష్టరాజ్యంగా వ్యవహరిస్తూ, నిధుల దుర్వినియోగం చేశారని వారు విమర్శిస్తున్నారు. ప్రస్తుత కమిటీ ని రద్దుచేసి నూతన కమిటీ ఏర్పాటు చేయాలని, క్లబ్ నుండి అక్రమంగా డబ్బులు స్వాహా చేసిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేస్తున్నారు.ఈ రకంగా క్లబ్ వ్యవహారం రచ్చ కెక్కింది. ఇందులో బి.ఆర్.యస్ పార్టీకి చెందిన కొంతమంది సభ్యులు కూడా అధికార పార్టీతో కలిసి గళం ఎత్తడం గమన్నార%శీ%. మరి ఈ క్రమంలో పబ్లిక్ క్లబ్ వ్యవహారం ముస్ముందు ఎంత వరకు దారితీస్తుందో వేచిచూడాలి.

రైతులు చిరు ధాన్యాల సాగు చేపట్టాలి



నవతెలంగాణ-మునగాల

చిరుధాన్యాల సాగు కు అనువైన సమ యం ఇదేనని సిరి ఫౌండేషన్ చైర్మన్ మొలుగూరి గోపి అన్నారు. గురువారం మండల పరిధిలోని జగన్నాధపురం లో సిరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిం చిన చిరుధాన్యాలపై అవగాహన సద స్సులో ఆయన మాట్లాడారు.నీటి సౌక ర్యం ఉన్న రైతులు తమ కుటుంబ అవ సరాల కోసం కొంత భూమిలో చిరుధా న్యాలు సాగు చేయాలన్నారు. ప్రస్తుతం మనం నిత్యం తీసుకునే ఆహారం రసా యనాలతో కూడిందని, దీంతో షుగర్, బిపి లతోపాటు క్యాన్సర్ లాంటి వ్యా ధులు సోకుతున్నాయన్నారు. మనం నిత్యం తీసుకునే ఆహారంలో చిరుధా న్యాలైన రాగులు, కొర్రలు, అరికలు, అండు కొర్రలు,సామలు, జొన్నలు, ఉలవ లు ఆహారంగా తీసుకోవాలన్నారు. ఇ లా తీసుకోవడం వలన రోగ నిరోధక శక్తి పెరుగుతుందని, దీర్ఘకాలిక రోగాలు అదుపులో ఉంటాయన్నారు. 2023 సంవత్సరాన్ని ఐక్యరాజ్యసమితి ప్రపం చ మిల్లెట్స్ సంవత్సరంగా ప్రకటించింద న్నారు. అనంతరం చిరు ధాన్యాల ప్రద ర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతులు, మహిళలు, విద్యార్థులు పాల్గొన్నారు.



ఉపాధి హామీపై సోషల్ ఆడిట్

నవతెలంగాణ-చింతలపాలెం

ఉపాధి హామీపనులపై సోషల్ ఆడిట్ నిర్వహించారని ఎంపిఓ జగదీష్ తెలిపారు. ఈ సందర్భంగా డిఆర్డిఓ ఎస్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం సోషల్ ఆడిట్ రెండవ విడత ఓపెన్ ఫోరం ఈరోజు చింతలపాలెం మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్పి, ఎస్ఆర్పి, క్వాలిటీ కంట్రోల్, అంబుడ్స్ మెన్, ఉపాధి హామీ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

స్వాములకు అన్నదానం అభినందనీయం

నవతెలంగాణ-కోదాడరూరల్

అయ్యప్ప, శివ స్వాములకు నిత్యం అన్నదానం చేయడం అభినందనీయమని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ, ఎస్వి విద్యాసంస్థల చైర్మన్ ముత్తినేని. సైదేశ్వరరావు అన్నారు. గురువారం పట్టణం లోని హుజూర్నగర్ రోడ్డులో గల గాలి రమేష్ నాయుడు బ్రదర్స్ సన్నిధానంలో అన్నదాతగా వ్యవహరించి అయ్యప్ప స్వాములకు అన్నదానాన్ని ప్రారంభించారు.ఈసందర్భంగా సన్నిధానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నిర్వాహకులు గాలి శ్రీనివాస్ నాయుడు, సీతారాం సింగ్, గురు స్వామి రంగారావు లు పాల్గొన్నారు.



శ్రీనివాసరావు కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-మునగాల

ఇటీవల మృతి చెందిన సీపీఐ(ఎం) నాయకులు పోటు శ్రీనివాసరావు కుటుంబాన్ని గురువారం తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు మేదరమెట్ల అనసూయ పరామర్శించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మృతి గల కారణాలను మృతుని తండ్రి పుల్లయ్యను అడిగి తెలుసుకున్నారు. శ్రీనివాసరావు మృ తి వారి కుటుంబానికి తీరనిలోటని ఆ మె ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కొక్కిరేణి సిపిఎం గ్రామశాఖ కార్యదర్శి నందిగామ సైదులు, వెలిదండ మాజీ ఎంపీటీసీ యానాల సుశీల, అంబటి వెంకటయ్య, యానాల సోమయ్య, కొక్కిరేణి గ్రామ మాజీ సర్పంచ్ రావులపెంట వెంకన్న, వట్టేపు చిన్న సై దులు, గల్లా సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

పబ్లిక్ క్లబ్ కార్యదర్శి, కోశాధికారులపై విచారణ జరపాలి

ఆడిటోరియం బకాయి వసూలు చేయాలి

నవతెలంగాణ-సూర్యాపేట



పబ్లిక్ క్లబ్ కార్యవర్గంపై సమగ్ర విచారణ చేసి కార్యదర్శి,కోశాధికారులపై చర్యలు తీసుకోవాలని సీనియర్ సభ్యులు నూకల సుదర్శన్ రెడ్డి, బొల్లెద్దు దశరథ, బైరు శైలేందర్ లు కోరారు. గురువారం స్థానిక ఆర్డీవో కార్యాలయంలో పబ్లిక్ క్లబ్ గౌరవ అధ్యక్షులు, ఆర్డీవో వీరబ్రహ్మ చారికి వినతిపత్రం అందజేసిన అనంతరం వారు మాట్లాడారు. పబ్లిక్ క్లబ్ నందు గత కొన్ని సంవత్సరాల నుండి జరుగుతున్న అక్రమాలు, నిధుల దుర్వినియోగం, నిధుల స్వాహాపై విచారణ జరపాలని వారు పేర్కొన్నారు. పబ్లిక్ క్లబ్ సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేయాలని, ప్రస్తుత కమిటీని రద్దు చేసి నూతన కమిటీ ని నియమించాలని కోరారు. పబ్లిక్ క్లబ్ కు ప్రతి నెలా దుకాణాల అద్దె, ఆడిటోరియం అద్దెల ద్వారా లక్షలాది రూపాయల ఆదాయం వస్తుందని, కాని ప్రస్తుత కార్యదర్శి అక్రమాలకు పాల్పడ్డారని విమర్శించారు. నిధులను స్వాహా చేయడంతో పాటు, క్లబ్ కు సంబంధం లేని రంగస్థల పద్యాలు, భరత నాట్యాలు వంటి కార్యక్రమాలు నిర్వహిస్తూ, లక్షలాది రూపాయలు స్వాహా చేశారని ఆరోపించారు. 12 నెలలకు ఒకసారి సర్వసభ్య సమావేశం పెట్టాలని, ప్రతి నెల క్లబ్ ఆదాయ, వ్యయాలు క్లబ్ సభ్యులకు తెలియజేస్తూ నోటిస్ బోర్డులో పెట్టవలసి వుందని, ప్రతి నెల కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేయాలని తెలిపారు. కాని ప్రస్తుత కార్యదర్శి ఎటువంటి సమావేశాలు పెట్టకుండా, ఆదాయం, ఖర్చులు చెప్పకుండా ఇష్టరాజ్యంగా వ్యవహరిస్తూ, నిధుల దుర్వినియోగం చేశారని వారు అన్నారు. ప్రస్తుత కమిటీ ని చేసి, నూతన కమిటీ ఏర్పాటు చేయాలని కోరారు.క్లబ్ నుండి అక్రమంగా డబ్బులు స్వాహా చేసిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సభ్యులు ఎల్గూరి చంటిబాబు, శనగాని రాంబాబు గౌడ్,చెంచల శ్రీనివాస్, కక్కిరేణి శ్రీనివాస్,పొలగాని బాలు గౌడ్,పిండిగ విజయ్ కుమార్,యం.డి. ఫరీదొద్దీన్,పోలెబోయిన నర్సయ్య,దోరేపల్లి రమేష్,కర్నాటి రవి,గవ్వ కృష్ణ రెడ్డి, కుమ్మరికుంట్ల లింగయ్య,కుందామల్ల శేఖర్,సయ్యద్ ఖమ్రుద్దీన్,రాపర్తి శ్రీనివాస్ల గౌడ్, శేషయ్య,,రావుల రాంబాబు, యలగందుల సాయినేత, గుణగంటి సైదులు గౌడ్,బిక్కుమళ్ల రఘు,సైదులు మేస్త్రి,ఎల్గూరి రవి,పగిడిమర్రి నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అన్ని దేశాలూ జరుపుకునే ఏకైక పండుగ క్రిస్మస్

- మేరీ మదర్ పాఠశాల ప్రిన్సిపాల్ మేరీ విజ్జి

నవతెలంగాణ-తుంగతుర్తి



ప్రపంచంలోని అన్ని దేశాలు జరుపుకునే ఏకైక పండుగ క్రిస్మస్, ప్రేమ దయా కరుణ జాలి క్రీస్తు సందేశం అని, క్రీస్తు చూపిన మార్గాన్ని ప్రతి ఒక్కరు అనుసరించాలని మండల కేంద్రంలోని మేరీమదర్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల ప్రిన్సిపాల్ మేరీ విజ్జి అన్నారు. గురువారం పాఠశాలలో సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించి మాట్లాడారు.క్రీస్తు జన్మదినం అందరికీ పవిత్రమని,యేసు లోకాన్ని ఉద్ధరించడానికి అవతరించాడని,ప్రభువైన యేసు మానవాళికి ఆదర్శనీయుడని అన్నారు. అందరూ క్షమాగుణం,సేవా భావం, మానవత్వం కలిగి ఉండాలన్నారు. క్రీస్తు దీవెనలతో అందరూ సుఖ సంతోషాలతో,ఆయురారోగ్యాలతో జీవించాలని,కుల మతాలకు అతీతంగా మెలగాలని అన్నారు.ఏసుక్రీస్తు బోధనలు అనునిత్యం అనుసరించదగిన మార్గదర్శకాలని అన్నారు.ఈ సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకర్షించాయి.ఈ కార్యక్రమంలో మేనేజర్ అలేసియా, వైస్ ప్రిన్సిపాల్ మేరీ రిన్సీ, ఫాదర్ జయంత్, పాస్టర్ యాకూబ్, సిస్టర్ హెలెన్, సిస్టర్ జ్యోతి, సిస్టర్ మరియ,స్టాఫ్ సెక్రటరీ అనిత, వైస్ సెక్రటరీ అశోక్ ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

గాదరి కిశోర్ నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడు

- ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షులు అంబేద్కర్

నవతెలంగాణ-తిరుమలగిరి



గాదరి కిషోర్ కుమార్ నోరు అదుపులో పెట్టుకోలని ఎన్ఎస్‌యూఐ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు కందుకూరి అంబేద్కర్ అన్నారు. బుధవారం మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బుధవారం జరిగిన బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనంలో మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ ఓటమిని జీర్ణించుకోలేక మతి భ్రమించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై, స్థానిక ఎమ్మెల్యే మందుల సామేల్ పై చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలన్నారు. ఈ ప్రాంతంలో ఇసుక మాఫియా, హత్య రాజకీయాలు, భూ కబ్జాలు, నయీం ముఠాతో సంబంధాలు, దొంగ నోట్ల వ్యవహారం, అక్రమ స్కాములు చేసింది మీరని, ఇకనైన నాలుక అదుపులో పెట్టుకొని సంస్కారంగా మాట్లాడాలన్నారు. లేని పక్షంలో యువజన కాంగ్రెస్ నాయకులు నిన్ను నియోజకవర్గంలో అడుగు పెట్టనీయరని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సంతోష్, జిల్లా కార్యదర్శి గణేష్ ముదిరాజ్, మండల అధ్యక్షులు బోడ వెంకటేష్, జిల్లా సోషల్ మీడియా ఇంచార్జ్ అనుదీప్, ఎన్ ఎస్ యు ఐ జిల్లా నాయకులు మూల రాకేష్ రెడ్డి, సోమారపు వెంకటేష్, కుమార్ నాయక్, పస్తం ప్రవీణ్, అంగోతు కృష్ణ, నరేందర్, సాయిలి తదితరులు పాల్గొన్నారు.

మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డికి సన్మానం

నవతెలంగాణ-హుజూర్‌నగర్



హుజూర్నగర్ నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా గెలుపొంది రాష్ట్ర సివిల్ సప్లై మరియు భారీ నీటిపారుదల శాఖ మంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టిన మంత్రి నలమాద ఉత్తంకుమార్ రెడ్డిని గురువారం ఆయన నివాసంలో కలిసి సిపిఐ పార్టీ నాయకులు సన్మానం చేశారు అనంతరం నియోజకవర్గంలో స్థానికంగా ఉన్న పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్న చంద్రశేఖర్ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎల్లవుల రాములు జాతీయ మహిళా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షురాలు వుస్తెల సృజన ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి మేకల శ్రీనివాసరావు దేవరం మల్లేశ్వరి ఉస్తేల నారాయణ రెడ్డి పోకల వెంకటేశ్వర్లు పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో వైభవంగా ధనుర్మాసమాస ఉత్సవాలు

నవతెలంగాణ-హుజూర్‌నగర్



పట్టణంలోని టీచర్స్ కాలనీలో ఉన్న జ్ఞాన సరస్వతి దేవాలయంలో ధనుర్మాస ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుగుతున్నాయి. తిరుమల తిరుపతి దేవస్థానం ఆళ్వార్ దివ్య ప్రబంధ ప్రాజెక్టు వారి అనుమతితో ముడుంబా దామోదరచార్యులు తిరుప్పావై ప్రవచనం చేస్తున్నారు భక్తులు ఎంతో భక్తితో పూజలు నిర్వహిస్తూ తమ కోరికలు నెరవేరాలని కోరుకుంటున్నారు ధన్యత పొందుతున్నారు ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా ప్రాత కాలార్చన శ్రీకృష్ణ గోవింద రామానుజ అష్టోత్తరాలు చేసి తిరువప్పయని మహిళలు శ్రావ్యంగా గానం చేశారు దీనిలో భాగంగా తమిళంలో ఉన్న తిరుప్పావై నా అర్థాన్ని ఆచార్యులు అందంగా వివరించారు ఉత్సవాల సందర్భంగా ఆలయం శ్రీమన్నారాయణ భజనతో మార్మోగింది ఈ కార్యక్రమంలో అలయ చైర్మన్ సోమలక్ష్మి భక్తులు శ్రీలత మాధవి శ్రీనివాస్ కే కళావతి తదితరులు పాల్గొన్నారు

ఎంపీ టికెట్ చెవిటి వెంకన్న యాదవ్‌కు కేటాయించాలి

- బీసీ విద్యార్థి, యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు పసుల అశోక్ యాదవ్

నవతెలంగాణ-నూతనకల్

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, బహుజన బిడ్డ కాంగ్రెస్ పార్టీని నమ్ముకుని దశాబ్దాల కాలంగా పార్టీ నిర్మాణం కోసంకృషిచేస్తూ నిరంతరం ప్రజా సమస్యల పోరాడిన చెవిటి వెంకన్న యాదవ్ గ భువనగిరి ఎంపీ టికెట్ కేటాయించాలని బీసీ విద్యార్థి, యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు పసుల అశోక్ కాంగ్రెస్ పార్టీ అధిష్టానాన్ని కోరుతున్నాము, గురువారం మండల కేంద్రంలోని సాయిరాం ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన ఆ సంఘ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికలలో ఉమ్మడి నల్లగొండ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ ఉదయపూర్ డిక్లరేషన్‌ను కాదని 12 అసెంబ్లీ స్థానాలకు గాను ఆలేరు అసెంబ్లీ స్థానాన్ని మాత్రమే బీసీలకు కేటాయించడం జరిగింది కావున పార్లమెంటు ఎలక్షన్లలో ఈ తప్పు జరగకుండా బీసీ బిడ్డ చెవిటి వెంకన్న యాదవ్ టికెట్ కేటాయించాలని పార్టీని నమ్ముకుని పనిచేసే వారికి గుర్తింపు ఇవ్వాలని ఈ సమావేశంలో తీర్మానం చేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో నెల్లుట్ల మహేష్, బంటు బద్రి, చెవిటి సూర్య, ఇరుగు కిరణ్, బోల్క సైదులు యాదవ్, మడ్డి శ్రవణ్ గౌడ్, కొరివి గంగయ్య, తదితరలు పాల్గొన్నారు

ఖబర్దార్ గాదరి కిశోర్ మాట అదుపులో ఉంచుకో

- వీరబోయిన రమేష్ యాదవ్ మండల కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ- తుంగతుర్తి



రాజ్యాంగబద్ధంగా ఎన్నికైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ పై తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ అనుచిత వ్యాఖ్యలు చేయడం సమంజసం కాదని తుంగతుర్తి మండల యువజన కాంగ్రెస్ నాయకులు వీరబోయిన రమేష్ యాదవ్ అన్నారు. గురువారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ప్రజలు ఎన్నుకున్న ప్రజాప్రతినిధులను అహంకారపూరిత మాటలు మాట్లాడితే నియోజకవర్గం ప్రజలు తరిమేస్తారని అన్నారు. నయా నయీమ్ అనుచరులు దొంగ నోట్ల ముఠాతో సంబంధాలు ఉన్న వ్యక్తి ఇసుక మాఫియాకు ఆద్యులు అయిన గాదరి మధ్యంతర ఎన్నికలు వస్తాయని మళ్లీ నేనే ఎమ్మెల్యే అని మాట్లాడడం ఆయన నియంతృత్వానికి నిదర్శనమని ఇది తుంగతుర్తి ప్రజల తీర్పును అవమానించడమేనని అన్నారు. తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలుకు ఎలాంటి హాని జరిగిన మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ ఆయన అనుచరులే బాధ్యత వహించాలని అన్నారు. నియోజకవర్గానికి 10 సంవత్సరాల తర్వాత స్వేచ్ఛ వచ్చిందని గాదరి కిషోర్ పాలనలో తుంగతుర్తి నియోజకవర్గం దోచుకోవడం దాచుకోవడం తప్ప అభివృద్ధి ఎక్కడ లేదని అన్నారు. తెలంగాణ సెంటిమెంట్తో గెలిచి ఇసుక మాఫియా ద్వారా వేల కోట్లకు పడగెత్తాడని అన్నారు.ఈ కార్యక్రమంలో మల్లయ్య, సైదులు, నాగరాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

నవతెలంగాణ-నూతనకల్

మండల కేంద్రంలోని విజయ మేరీ ఉన్నత పాఠశాలలో సేమి క్రిస్టమస్ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసుక్రీస్తు జన్మదిన పురస్కరించుకొని జరుపుకునే క్రిస్టమస్ వేడుకలకు ముందస్తుగా నిర్వహించే ఈ సెమీ క్రిస్టమస్ వేడుకలు ఏసుక్రీస్తు జీవిత చరిత్రను వివరించే నాటకాలు, నృత్యాలను విద్యార్థులచే ప్రదర్శింప చేశారు. నాటకాలు నృత్యాలు అందర్నీ ఆహ్లాద పరిచాయి అనంతరం పాఠశాల కరస్పాండెంట్ సిస్టర్ బోనోజ సి ఎస్ ఏ క్రీడలలో కబడ్డీ, వాలీబాల్ గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సిస్టర్ సబీనా, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

అహంకారపు వ్యాఖ్యలు ఇకనైనా మానుకో

- కాంగ్రెస్ మండల అధ్యక్షులు దొంగరి గోవర్ధన్

నవతెలంగాణ-తుంగతుర్తి



ప్రజాస్వామ్యంలో ప్రజలు ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నుకున్న ప్రజా ప్రతినిధులను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మీద తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు గాదరి కిషోర్ కుమార్ చేసిన వ్యాఖ్యలను,బేషరతుగా ఉపసంహరించుకోవాలని తుంగతుర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్ అన్నారు.గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఈ అసెంబ్లీ ఎన్నికల్లో తుంగతుర్తి నియోజకవర్గ ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవించకుండా మధ్యంతర ఎన్నికలు వస్తాయి మళ్లీ నేనే ఎమ్మెల్యే అని మాట్లాడడం ఆయన నియంతృత్వానికి నిదర్శనం అని అన్నారు.ఒక మాజీ ఎమ్మెల్యే అయి ఉండి ఇలా మాట్లాడడం తుంగతుర్తి ప్రజల తీర్పును అవమానించడమేనని అన్నారు. మధ్యంతర ఎన్నికలు వస్తాయి అని మాట్లాడడం వెనుక గాదరి కిషోర్ కుమార్ కుట్ర బహిర్గతం అయిందని విమర్శించారు.గాదరి కిషోర్ కుమార్ అహంకారాన్ని తుంగతుర్తి నియోజకవర్గ ప్రజలు గమనిస్తున్నారని అన్నారు.తుంగతుర్తి ప్రజలు ఏరి కోరి 50 వేలకు పైగా మెజారిటీ సాధించి గెలిపించుకున్న తెలంగాణ ఉద్యమకారుడు ఎమ్మెల్యే మందుల సామెల్ అని అన్నారు.ఇలాంటి వ్యాఖ్యలు మరొకసారి మాట్లాడితే గాదరి కిషోర్ ని ఈ ప్రాంత ప్రజలు ఊరుకోరని, నియోజకవర్గం నుండి తరిమి కొడతారని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తిరుమలప్రగడ కిషన్ రావు,ఓరుగంటి సత్యనారాయణ, తిరుమలప్రగడ రాహుల్, పెండెం రామ్మూర్తి, పెద్దబోయిన అజయ్ కుమార్, కొండ నాగరాజు, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వీరబోయిన గంగరాజు, పట్టణ యూత్ అధ్యక్షులు ఉప్పుల రాంబాబు,ముత్యాల వెంకన్న, అబ్దుల్, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

'ముఖ్యమంత్రిని విమర్శించే స్థాయి నీది కాదు'

నవతెలంగాణ-తిరుమలగిరి



తెలంగాణ రాష్ట్ర నూతన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని విమర్శించే స్థాయి నీది కాదని కాంగ్రెస్ నాయకుడు కందుకూరి లక్ష్మయ్య అన్నారు. బుధవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తిరుమలగిరిలో బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్నమాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ నోటికి వచ్చినట్లు రాష్ట్ర ముఖ్యమంత్రిని విమర్శించడం, స్థానిక శాసనసభ్యుని పట్ల అనుచితం గా మాట్లాడడం సిగ్గుచేటు అన్నారు. నియోజకవర్గం ఏర్పడినప్పటి నుండి ఇంత ఘోరంగా ఓడిపోయిన ఎమ్మెల్యే కిషోర్ ఒక్కరే అని విమర్శించారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మందుల శామేల్ చేతిలో తుక్కుతుక్కు ఓడిపోయి మతి భ్రమించి మాట్లాడుతున్నావాని విమర్శించారు. కొత్తగా గెలిచిన ఎమ్మెల్యే కు నీ అంత చదువు లేకున్నాసంస్కారవంతుడు, రైతుల సమస్యలు తెలుసు కాబట్టే పది రోజుల్లోనే ఇసుక అక్రమాలపై ఉక్కు పాదం మోపాడన్నారు. పది నెలలలో ఎన్నిక లని భ్రమ పడకు, ఐదు సంవత్సరాలు మా అన్నే మాకు ఎమ్మెల్యే. వచ్చే పది యేండ్లు కూడా అతనే అన్నారు.

ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని సిద్ధం చేయాలి

నవతెలంగాణ-హుజూర్‌నగర్

ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయాన్ని సిద్ధం చేయాలని మాజీ ఎమ్మెల్యే క సంబంధించిన ఫోటోలు తొలగించి నూతన అలంకరణ చేయాలని పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు తన్నీరు మల్లికార్జున్ ఆర్ అండ్ బి జె ఈ కి తెలియజేశారు ప్రభుత్వ సామాగ్రిని భద్రపరచాలన్నారుఅదేవిధంగా పట్టణంలోని ప్రధాన రహదారి నిర్మాణం పై ఉన్న కోర్టు కేసులను కక్షిదారులతో మాట్లాడి విత్ డ్రా చేయించామన్నారు కోర్ట్ ఆర్డర్ అందగానే త్వరలో నిర్మాణ పనులు చేపడతామని తెలియజేశారు

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
యాదాద్రి భువనగిరి
శుక్రవారం | డిసెంబర్ 22.2023 | www.navatelangana.com

ముఖ్యమంత్రికి వినతి



నవతెలంగాణ-భువనగిరిరూరల్

పోలీస్ ఉద్యోగాల భర్తీలో జీవో నెం.46 పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని గురువారం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఉమ్మడి నల్లగొండ జిల్లా ఎమ్మెల్యేలు కలిసి వినతిపత్రం అందజేశారు. జీవో నుంచి కోడ్ నెం 24 టీఎస్ ఎస్పి (5000) మినహాయించి, సిడి 1, సిడి 2 ప్రకారం ఫలితాలు ప్రకటించి తప్పుడు ప్రశ్నలను తొలగించి మళ్లీ ఫలితాలు ఇవ్వాలన్న హైకోర్టు తీర్పును అమలు జరిగేలా చూడాలని , చాలా జిల్లాల్లో మిగిలిపోయిన ఖాళీలను భర్తీ చేసి నిరుద్యోగులకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్గొండ జిల్లాకి చెందిన కాంగ్రెస్ ఎమ్మెల్యేలు కుందూరు జై వీర్ రెడ్డి, పద్మావతి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, బాలు నాయక్, కుంభం అనిల్ కుమార్ రెడ్డి, బీర్ల ఐలయ్య, మందుల సామ్యూల్, బత్తుల లక్ష్మారెడ్డి సంతకం చేసిన లేఖను ముఖ్యమంత్రికి అందజేశారు.

పరిసరాల పరిశుభ్రతకు ప్రజలు నడుంబిగించాలి

నవతెలంగాణ-ఆలేరుటౌన్



ఆలేరు పట్టణం పరిసరాల పరిశుభ్రతకు ప్రజలు నడుంబిగించాలని మున్సిపల్ చైర్మన్, వస్పరి శంకరయ్య అన్నారు. పురపాలక సంఘంలో గురు వారం పలు వార్డులను ఆయన పరిశీలించారు. పట్టణంలో పరిసరాల పరిశుభ్రత కోసం ప్రజలకు, మున్సిపల్ కార్మికులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్మికులు, స్థానికులు పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీల కార్యకలాపాలను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలి

- జిల్లా అదనపు కలెక్టర్ వీరారెడ్డి

నవతెలంగాణ-భువనగిరిరూరల్



గ్రామ పంచాయతీల కార్యకలాపాలను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జి వీరారెడ్డి సూచించారు. గురువారం నాడు ఆయన తన ఛాంబర్ లో జిల్లా పంచాయతీ అధికారి సునంద, డివిజనల్ పంచాయతీ అధికారులు సాధన, యాదగిరి, మండల పంచాయతీ అధికారులతో సమావేశమై గ్రామ పంచాయతీల కార్యకలాపాలను సమీక్షించారు. జనవరి చివరిలోగా 85 శాతం హౌస్ టాక్స్ వసూలు చేయాలని, ట్రాక్టర్ రుణాలు, సిసి చార్జెస్ పెండింగ్ ఉంచొద్దని, గ్రామ పంచాయతీల ఆడిట్ అభ్యంతరాలపై సమాధానాలు వ్రాయాలని, గ్రామ పంచాయతీ సిబ్బంది జీతాలు పెండింగ్ ఉండొద్దని, గ్రామ పంచాయతీల కార్యకలాపాలను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని, గ్రామ పంచాయతీల అభివృద్ధి ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు.

సాంస్కృతిక కార్యక్రమాల్లో రాణించాలి

నవతెలంగాణ-భువనగిరి



విద్యార్థులు విద్యతోపాటు సాంస్కృతిక క్రీడల్లో రాణించాలని ఏసీపీ వెంకట్ రెడ్డి కోరారు. గురువారం జిల్లాస్థాయి యువ కళాకారుల ఎంపిక జిల్లా యువజన క్రీడల సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొనడం వల్ల మానసిక వ్యక్తిత్వ వికాసం పెరుగుతుందన్నారు. జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి కే ధనుంజయులు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాలతో నిర్వహిస్తున్న ఇలాంటి కార్యక్రమాల ద్వారా యువతి దాగి ఉన్న సాంస్కృతిక కళా నైపుణ్యాలను మరింత తీర్చిదిద్దవచ్చన్నారు. ఇక్కడ నిర్వహించిన వివిధ సాంస్కృతిక పోటీలలో జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం పొందిన వారిని రాష్ట్ర స్థాయికి పంపించనున్నట్టు తెలిపారు. రాష్ట్ర స్థాయిల్లో ఉత్తమ ప్రదర్శన చేసి అక్కడ ఎంపిక కాబడిన ఉత్తమ కళాకారులు జనవరి 12నుండి 16వ తేదీ వరకు జరిగే జాతీయ స్థాయి యువజనోత్సవాలలో పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నరాల నిర్మల జడ్పిటిసి సుబ్బూరు బీరు మల్లయ్య కౌన్సిలర్ లక్ష్మి పాల్గొన్నారు. జిల్లా స్థాయిలో న్యాయ నిర్ణేతలుగా డ్యాన్స్ మాస్టర్స్-భరత్, రమేశ్ రాజ్, శ్రీనివాస్, యం.డి. జైనులుద్దీన్, యస్ కృష్ణ, వినోద్ ఆధ్వర్యంలో విజేతలను ఎంపిక చేశారు.

కట్ట పనులకు మరమ్మతులు

నవతెలంగాణ-భువనగిరిరూరల్



మండలంలోని తాజ్‌పుర్ గ్రామంలో కొంతమంది రైతులుకు పొలాలకు నీళ్ల వెనకబడిన సందర్భంగా గమనించిన బిఆర్ఎస్ మండల నాయకులు ర్యాకల శ్రీనివాస్ తన సొంతంగా జెసిబి ద్వారా కట్ట వేయించి నీళ్లనిలువ ఉండేటట్లుగా అక్కడ ఉన్న పొలాల రైతులు ర్యాకల శ్రీనివాస్‌కి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిట్యారి లక్ష్మణ్, ర్యాకల నర్సింహా, యాకుబ్‌లు పాల్గొన్నారు.

ఘనంగా పంబ అరాట్

నవతెలంగాణ-భువనగిరి

భువనగిరి పట్టణం హరిహర పుత్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో అష్టదశ 18 వ మండల మహోత్సవం పంభ అరటు మహోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు భువనగిరి పెద్ద చెరువు వరకు ఊరేగింపు చేశారు అనంతరం బోనగిరి పెద్ద చెరువులో స్వామివారి పంబ అరెస్ట్ మహోత్సవం నిర్వహించి అభిషేకాలు చేశారు ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర శర్మ ఆలయ కమిటీ సభ్యులు బెల్దే వెంకటేష్, అయితరాములు, మంచాల ప్రభాకర్, శ్యామ్ ఘట్టాన్ని నాగరాజు, అయ్యప్ప స్వాములు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

దివిస్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

నవతెలంగాణ-వలిగొండరూరల్



మండల పరిధిలోని గోల్నే పల్లి జిల్లా పరిషత్, ప్రాథమిక పాఠశాల, నెమలి కాల్వలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో దివిస్ లెబరోటరీస్ వారి సౌజ న్యంతో ఉచిత వైద్య శిబిరం డాక్టర్ జయంత్ కుమార్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. అనంతరం విద్యార్థిని విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్, పాదరక్షలు నెమలి కాల్వ సర్పంచ్ వంగాల బిక్షపతి అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు, వెంకట కృష్ణ ప్రసాద్, దివిస్ సి ఎస్ ఆర్ ఇన్చార్జ్ వల్లూరి వెంకటరాజు, సాయి కష్ణ, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేస్తున్న ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలి

- భూక్యా సంతోష్ నాయక్

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం



ప్రభుత్వ విద్యను నిర్లక్ష్యం చేస్తూ నిర్వీర్య పరుస్తున్న ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలని లంబాడి హక్కుల పోరాట సమితి యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు బుక్య సంతోష్ నాయక్ కోరారు. గురువారం ఆయన గిరిజన,లంబాడి హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో మండలంలోని పలు గిరిజన తండాల్లోని ప్రభుత్వ పాఠశాలలను పరిశీలించారు. గిరిజన తండాలోని పనిచేస్తున్న కొంతమంది ఉపాధ్యాయులు విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పించకుండా ఇష్టం వచ్చినట్టు విధులకు హాజరవుతూ ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేస్తున్నట్లు ఆరోపించారు. మండలంలోని పలు పాఠశాలలో మూతపడడానికి ప్రధాన కారణం ఉపాధ్యాయులే అన్నారు.ఉపాధ్యాయులపై ఆరోపణలు వచ్చిన వెంటనే చర్యలు తీసుకోవాల్సిన డిఈఓ నారాయణ రెడ్డి, యంఈఓ నగవర్ధన్ రెడ్డి లు చర్యలు తీసుకోకపోనూ కనీసం గిరిజన తండాలను సందర్శించకపోవడం దారుణం అన్నారు. నారాయణపురం కాంప్లెక్స్ ఇంచార్జి సురేందర్ రెడ్డి జిల్లా మండల స్థాయి అధికారులను తప్పుదోవ పట్టించినట్లు ఆరోపించారు.సురేందర్ రెడ్డి నిర్లక్ష్యం వల్లనే పాఠశాలలు మూత పడుతున్నాయన్నారు. పేద విద్యార్థులకు అన్యాయం జరుగుతుందన్నారు.పాఠశాలల పనితీరుపై అధికారులు పర్యవేక్షించాలన్నారు.విద్యార్థుల సంఖ్యను పెంచాలన్నారు. పూర్తి కాలం ఎంఈఓ ను నియమించాలన్నారు. మరో మారు అధికారులు పట్టించుకోకుంటే ప్రజాదర్బార్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలుస్తాం అన్నారు.ఈ కార్యక్రమంలో లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర నాయకులు దీరావత్ రవి నాయక్, ఎంపీటీసీ శ్రీహరి నాయక్, శేఖర్ నాయక్,శ్రీనివాస్ నాయక్ ,దేవ నయక్, సర్పంచ్ జగన్ నాయక్,స్థానిక ఉపసర్పంచ్ మహేష్,ఉపేందర్, ఈశ్వర్,కో ఆప్షన్ సభ్యులు సునీత, వార్డు మెంబర్ పరంగా, తదితరులు పాల్గొన్నారు.



పసునూరి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పైళ్ల

నవతెలంగాణ-భువనగిరి

పసుపునూరి నాగభూషణం తల్లి పసుపు నూరి సత్యవతి ఇటీవల మరణించడం జరిగింది. వారి కుటుంబ సభ్యులను గురువారం భువనగిరి మాజీ శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో గ్రంథలయ సంస్థల మాజీ జిల్లా చైర్మన్ జడల అమరేందర్ గౌడ్ రైతు సమన్వయ సమితి మాజీ చైర్మన్ కొలుపుల అమరేందర్, మున్సిపల్ వైస్ చైర్మన్ చింతల కిష్టయ్య పాల్గొన్నారు.

ఐలు ఆల్ ఇండియా మహాసభ పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-రామన్నపేట



ఈ నెల 28 నుంచి 30 వరకు కోల్కతాలో నిర్వహించే ఐలు ఆల్ ఇండియా 14వ మహాసభ పోస్టర్ ను మండల కేంద్రంలో గురువారం సీనియర్ న్యాయవాది యాపాల కృష్ణారెడ్డి, బార్ ప్రెసిడెంట్ శోభన్ బాబు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లాయర్ల సంక్షేమం కోసం ఐలు పాటు పడుతుందని మహాసభలు జయప్రదం చేయాలని వారు కోరారు. రాబోయే కాలంలో న్యాయవాదుల సంక్షేమ కోసము మరిన్ని పోరాటాలు నిర్వహించాలని వారు తెలిపారు. ఐలు జిల్లా అధ్యక్షుడు మామిడి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ న్యాయవాదులపై రోజురోజుకు దాడులు పెరుగుతున్నాయని న్యాయవాదుల ఆత్మ రక్షణ కోసం రక్షణ చట్టాన్ని దేశవ్యాప్తంగా ఏర్పాటు చేయాలని, రాబోయే కాలంలో మరిన్ని పోరాటాలు నిర్వహించేందుకు హాలిడే మహాసభల్లో భవిష్యత్ కర్తవ్యాలను ఎంచుకొని పోరాట న్యాయవాదుల కోసం భవిష్యత్ కర్తవ్యం నిర్దేశిస్తుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు జినుకల ప్రభాకర్, ఉయ్యాల హనుమంతు, రామదాసు, మజీద్, బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నకరికంటి మొగులయ్య, ఉపాధ్యక్షుడు శ్రీశైలం, దినేష్, స్వామి, తదితరులు పాల్గొన్నారు.

దళితుల భూమిని ఆక్రమించుకున్న వారిపై చర్యలు తీసుకోవాలి



- సీపీఐ దుర్గయ్య

నవతెలంగాణ-తుర్కపల్లి

యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలంలోని వాసాలమర్రి గ్రామంలోని 183 సర్వేనంబర్ లో గల దళితుల ఇండ్ల స్థలాలకు సంబంధించిన 36 గుంటల విస్తీర్ణం గల భూమిని అదే గ్రామానికి చెందిన నీలం రవీందర్ అనే వ్యక్తి ధౌర్జన్యంగా భూని ఆక్రమించుకుంటున్నాడని అతనిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని సీపీఐ కార్యదర్శి సిలివేరు దుర్గయ్య ఆరోపించారు. వాసాలమర్రి లోని 183 సర్వేలో 2013-14 సంవత్సరంలో దళితులకు ఇండ్ల స్థలాలు కేటాయించారని అట్టి భూమిని పేద కుటుంబాలకు అన్యాయం చేస్తూ కబ్జా చేసుకోవడం మంచి పద్ధతి కాదని ఆయన మండిపడ్డారు. గత ఇరవై రోజుల కిందట బాధిత దళితకుటుంబాలు లక్ష్మపురం భిక్షపతి, చిన్నూరి పెంటయ్య,రామచంద్రం, దానయ్య,అండాలు, రమేష్ లు జిల్లా కలెక్టర్ కు,స్థానిక ఎమ్మార్వో కి పిర్యాదు చేసిన ఇంతవరకూ ఎలాంటి స్పందన లేదని మండిపడ్డారు. అన్యాయం తమ ఇండ్లలోకి యంత్రాలతో వచ్చి గోడలు,ఇండ్లు కూలగొట్టే ప్రయత్నాలు చేస్తున్నారని స్థానిక పోలీసులకు పిర్యాదు చేసినాగాని పట్టించుకోలేదని,దళితులకు రక్షణ లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తంచేశారు. దళితులకు అన్యాయం జరుగుతే ఊరుకునే ప్రసక్తిలేదని హెచ్చరించారు.

సిఎస్ఐ పాఠశాలలో క్రిస్మస్ వేడుకలు

నవతెలంగాణ-ఆలేరుటౌన్



ఆలేరు మండలం గుండ్ల గూడం గ్రామంలో గురువారం సీఎస్ఐ పాఠశాలలో క్రిస్మస్ వేడు కలు నిర్వహిం చారు. కేక్ కట్ చేసి క్రిస్మస్ పర్వదిన వేడుకల గురించి పలువురు ప్రసం గించారు. ఈ కార్యక్రమంలో తెలుగు సాహిత్య వేత్త డాక్టర్ లింగంపల్లి రామచంద్ర, బొమ్మ కంటి బాలరాజు, సుదర్శన్, జయరాజ్, ప్రభుదాసు, ఉపాధ్యాయులు సరళ వేణి ,వెంకట్ నరసింహారెడ్డి, వెంకటయ్య, విద్యాసాగర్ రెడ్డి ,సంగీత, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి





రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన సంఘటన జలాల్పురం గ్రామపంచాయతీ పరిధిలో బుధవారం రాత్రి చోటుచేసుకుంది స్థానికులు పోలీసులు తెలిపి వివరాల ప్రకారం పోచంపల్లి మండలం జలాల్పురం గ్రామానికి చెందిన కేసారం ప్రశాంత్ తండ్రి పెంటయ్య 19 సంవత్సరాలు నర శివ 16 సంవత్సరాలురాఘవేందర్ 15 సంవత్సరాలు శ్రీరాములు 16 సంవత్సరాలు నవదీప్ 15 సంవత్సరాలు ఐదుగురు కారు అద్దెకు తీసుకొని తన నాయనమ్మకు పెరాలసిస్ రావడం వల్ల చందుపట్ల గ్రామానికి వెళ్లి హాస్పిటల్లో చూయించి తిరిగి పోచంపల్లికి వచ్చి టి తాగి పోచంపల్లి నుండి జలాల్పురం పోయే సమయంలో అర్ధరాత్రి 11 45 నిమిషాలకు కారుఅతివేగంగా రోడ్డు పక్కన ఉన్న కరెంటు పోలుకు ఢీకొట్టడంతో ప్రశాంత్ అక్కడక్కడే మృతి చెందారు మిగతా నర శివకు కాలు ఇరగడం మరి కొంతమందికి గాయాలు కావడంతో ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు పోలీసులు సమాచారం కలవడంతో వెంటనే సంఘటన స్థలానికి వెళ్లి గాయపడిన వారిని ఆసుపత్రికి తరలించి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు

గ్రామాలభివృద్ధితోనే పేదరిక నిర్మూలన

నవతెలంగాణ-ఆలేరుటౌను



గ్రామాల అభివృద్ధితోనే పేదరిక నిర్మూలన సాధ్యమవుతుందని షారాజీపేట సర్పంచ్, బండ పద్మ పర్వతాలు, ఎంపీ ఓ ,ఎం ఏ సలీం అన్నారు. కేంద్ర ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమ పథకాలు గ్రామాల అభివృద్ధి కొరకు ప్రవేశపెట్టడం జరిగిందని తెలియజేస్తూ, కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి తీసుకువెళ్లాలని కోరుతు , గ్రామంలో ప్రధానమంత్రి వికాసత భారత సంకల్పయాత్ర బృందం, గురువారం ఆలేరు మండలంలోని కొల్లూరు సారాజుపేట గ్రామాలలో గ్రామసభలు నిర్వహించారు. 2024 క్యాలెండర్ ఆవిష్కరించారు. అభివృద్ధి సంక్షేమ పథకాలు నిరుపేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కేంద్రం నుండి వస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజల కాందేలా చూస్తున్నామన్నారు. జనవరి 25 తేదీ వరకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సమక్షంలో వివిధ విభాగాల అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, అంగన్వాడీ టీచర్లు ఆశా కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

అయ్యప్ప దీక్ష మాలధారణ స్వాములకు అన్నదానం

నవతెలంగాణ-చౌటుప్పల్



చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయంలో గురువారం డాక్టర్ శ్వేత ప్రియాంక-సుధీర్ దంపతుల ఆధ్వర్యంలో అయ్యప్ప దీక్ష మాలధారణ స్వాములకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో సంతోష్ పంతులు, గురుస్వాములు చెవగోని మహేశగౌడ్, చెవ్వోజు మల్లేశ్‌చారి, కల్లెం నాగరాజుగౌడ్, బత్తుల మల్లేశగౌడ్, వంగూరి శ్రీను, ఓవల్దాసు నాగేశ్, బొంగు బాబుగౌడ్, మారగోని గణేశగౌడ్, పాశం భరత్, కొత్తోజు వెంకటాచారి, తొర్పునూరి నర్సింహాగౌడ్, సుల్తాన్ రాజు, మలిగె రవి, మేకల అనిల్, మీసాల శ్రీకాంత్, చెవగోని గణేశగౌడ్, మార్గం శేఖర్, అందోజు సన్నిధ్‌చారి పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించాలి

నవతెలంగాణ-భువనగిరిరూరల్



గ్రామపంచాయతీ కార్మికులకు పెండింగ్లో ఉన్న వేతనాలు వెంటనే చెల్లించాలని గ్రామపంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పైల గణపతి రెడ్డి, సి ఐ టి యు జిల్లా అధ్యక్షులు దాసరి పాండు అన్నారు. గురువారం గ్రామపంచాయతీ కార్మికులకు పెండింగ్లో ఉన్న వేతనాలు వెంటనే చెల్లించాలని కోరుతూ డిపిఓకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులు గ్రామాల్లో ఏళ్ల తరబడిగా పనిచేస్తూ ప్రజల ఆరోగ్యాలను కాపాడుతున్నారని అపరిశుభ్రంగా ఉన్న గ్రామాలను పరిశుభ్రం చేస్తున్నారని, కార్మికుల వేతనాల కోసం ప్రత్యేకమైన బడ్జెట్ కేటాయించాలని, జీతాలు చెల్లించడంలో ఇబ్బంది జరుగుతున్నదని గ్రామ పంచాయతీలో ఉన్న నిధులతోని గ్రామ అభివృద్ధికి గ్రామ అభివృద్ధికి ఉపయోగిస్తున్నారని వేతనాలు చెల్లించడంలో నిర్లక్ష్యం చేస్తున్నారని గ్రామపంచాయతీ కార్మికులు సకాలంలో వేతనాలు లేకపోవడం వల్ల ఆర్థికంగా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెంటనే రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ మహిళా రాష్ట్ర కన్వీనర్ యాదమ్మ నాయకులు అనిత, అంజమ్మ, లక్ష్మీలు పాల్గొన్నారు.

గుట్టలో ఉత్తర ద్వారా దర్శనానికి ఏర్పాట్లు

- ఈవో రామకృష్ణారావు

నవతెలంగాణ-యాదగిరిగుట్ట



ముక్కోటి ఏకాదశి సందర్భంగా 23న లక్ష్మీనరసింహస్వామి భక్తులకు ఉత్తర ద్వార దర్శనం ఇస్తారని అందుకు సంబంధించి ఏర్పాట్లు నిర్వహిస్తున్నట్లు దేవస్థానం ఈవో రామకృష్ణారావు తెలిపారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఏకాదశి సందర్భంగా ఆరోజు ఉదయం 3 గంటలకు ఆలయాన్ని తే రుస్తామన్నారు ఉదయం 6:42 నుండి 8 గంటల వరకు భక్తులకు దర్శనం ఉంటుందని వివరించారు. దీంతోపాటు 23 నుండి 28 వరకు అధ్యయనోత్సవాలు నిర్వహిస్తున్నందున భక్తులతో జరిపించే సుదర్శన నరసింహ హెూమం, నిత్య శాశ్వత కళ్యాణం, నిత్యాశాశ్వత బ్రహ్మోత్సవాలు, జోడు సేవలు, లక్ష పుష్పార్చన, అర్జిత నిజాభిషేకం ,సహస్రనామార్చన రద్దు చేస్తున్నట్లు ఆయన వివరించారు. ఈ సమావేశంలో అనువంశిక ధర్మకర్త నరసింహమూర్తి ప్రధాన అర్చకులు లక్ష్మీనరసింహ చారి తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

నవతెలంగాణ-ఆలేరుటౌన్



ఆలేరు మున్సిపాలిటీ 5 వ వార్డు లో సీసీ రోడ్డు నిర్మాణ పనులు మున్సిపల్ కౌన్సిలర్ సంగు భూపతి గురువారం ప్రారంభించారు. సీసీ రోడ్డు పనులను మున్సిపల్ ఏఈ తో కలిసి పరిశీలించారు. నన్యత ప్రమా ణాలు పాటించాలన్నారు. దూడల మల్లికార్జున్, ఇంటి నుండి ఆలేటి ఎల్లయ్య ఇంటి వరకు రోడ్డు నిర్మాణ పనులు చేపట్టనున్నారు.

మాధవి మహేష్‌కు జన్మదిన శుభాకాంక్షలు

నవతెలంగాణ-రాజపేట



ఐఎన్‌టీయూసీ-327 భువనగిరి డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్, దళిత రత్న అవార్డు గ్రహీత, ఇంజ మహేష్ సతీమణి, ఇంజ మాధవి జన్మదిన పురస్కరించుకొని గురువారం ఆలేరు ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్యను తన నివాసం లో, మర్యాదపూర్వకంగా కలిశారు. ఇంజ మాధవి మహేష్ కు, శాలువతో ఘనంగా సత్కరించిజన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

ఓటర్ జాబితా సవరణ

- జిల్లా కలెక్టర్ హనుమంతు కె జండగే

నవతెలంగాణ-భువనగిరిరూరల్



ఓటరు జాబితా సవరణలో భాగంగా ఫారం 6,7,8 దరఖాస్తులను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ హనుమంతు కే జండగే తహసీల్దారులకు సూచించారు. గురువారం నాడు కాన్ఫరెన్స్ హాలులో ఆయన తాసిల్దారులతో సమావేశమై ఈనెల 16వ తేదీ వరకు వచ్చిన అన్ని రకాల దరఖాస్తులను పరిష్కరించాలని, ఒకే పోలింగ్ కేంద్రం లేదా ఒకే నియోజకవర్గంలో రెండు చోట్ల ఓట్లు ఉన్న వాటిని సరిచేయాలని, ఫోటోలలో తప్పులుంటే ఫారం 8 ద్వారా సరి చేయాలని, పోలింగ్ కేంద్రాల పేర్లు తప్పుగా ఉంటే సరి చేయడానికి ప్రతిపాదనలు పంపాలని, ఈనెల 31 తేదీలోగా ఎన్నికల నిర్వహణకు సంబంధించిన అన్ని రకాల టీముల వివరాలను సిద్ధం చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జి వీరారెడ్డి, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ నాగేశ్వరా చారి, తహసిల్దారులు పాల్గొన్నారు.

లియో క్లబ్ నూతన కార్యవర్గం ఏర్పాటు

నవతెలంగాణ-రామన్నపేట



స్థానిక లయిన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గురువారం లైన్స్ క్లబ్ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ పనకంటి భాస్కరరావు, జిల్లా కోఆర్డినేటర్ బొడ్డు వెంకటేష్ సమక్షంలో లియో క్లబ్ నూతన కార్యవర్గమును ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా రావుల తిరుమలేష్, ఉపాధ్యక్షులుగా పగుడాల వివేక వర్ధన్, తాళా పూజ, ప్రధాన కార్యదర్శిగా నెల్లుట్ల యశ్వంత్, కోశాధికారిగా రాపోలు అభినవ్, 40 మంది విద్యార్థిని విద్యార్థులు కార్యవర్గ సభ్యులుగా ఎన్నికయ్యారు.

4
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
శుక్రవారం | డిసెంబర్ 22, 2023 | www.navatelangana.com

ఘనంగా పరశురాముని పండుగ

నవతెలంగాణ-పెద్దవూర

నల్గొండజిల్లా నాగార్జున సాగర్ నియోజకవర్గం పెద్దవూర మండలం కుంకుండు చెట్టు పంచాయతీ పరిధిలోని బోనూతల గ్రామంలో ఉపసర్పంచ్ పాకాల ఎల్లయ్య వ్యవసాయ క్షేత్రంలో గురువారం పరశురాముని పండుగ ఘనంగా జరుపుకున్నారు. ఈసందర్బంగా ఉదయాన్నే పరమేశ్వరుడుని అంశ అయినపరశురాముడిని ప్రసన్నం చేసుకునేందుకు హెూమం నిర్వహించారు.ఈ పండుగ జరుపుకోవడం వల్ల అన్ని అసమానతలను అధిగమించడానికి ధైర్యాన్ని మరియు శక్తిని ఇస్తుందని అపారమైన స్థిరత్వంతో జీవితాన్ని సుసంపన్నం చేస్తుందని నమ్మకం.పరశు రామ జయంతిని అపారమైన అంకితభావంతో మరియు భక్తితో జరుపుకోవడం ద్వారా ఆయు ఆరోగ్యంతో పాడి పంటలు సమృద్ధిగా ఉంటాయాన్ని నమ్మకం ఈ కార్యక్రమంలో ఎస్సి సెల్ నియోజకవర్గ నాయకులు దండు బిక్షం, నియోజకవర్గ యూత్ అధ్యక్షులు పగడాల నాగరాజు బంధువులు తదితరులు పాల్గొన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే

నవతెలంగాణ-పెద్దవూర



కట్టెబోయిన రవికుమార్ యాదవ్ కుమార్తె సౌమ్య తేజస్విని - సంద్రాల ఏడుకొండలు యాదవ్ కుమారుడు శివ ప్రసాద్ వివాహ వేడుకకు గురువారం మాజీ ఎంఎల్ ఏ నోముల భగత్ హాజరై నూతన వధూ-వరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బొల్లం జయమ్మ, మండల పార్టీ అధ్యక్షుడు పిడిగం నాగయ్య,కట్టెబోయిన గోవర్ధన్ యాదవ్, సురభి రాంబాబు,మండలి రవికుమార్,మాజీ సర్పంచ్ జంగిలి మల్లయ్య, తిరుమలేష్,నాగేండ్ల వెంకటరెడ్డి,రావుల లింగయ్య, కిలారి కృష్ణ, రావిల్ల చెన్నయ్య, మేకపోతుల కార్తీక్, వెంకటేశ్వర్లు తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

పెండింగ్ కేసులు క్లియర్ చేయాలి

- ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించాలి
- ఈ నెల 30 న నిర్వహించే జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి
- నేర సమీక్ష సమావేశంలో ఎస్పీ అపూర్వరావు

నవతెలంగాణ-నల్గొండటౌన్





పెండింగ్ కేసులు లేకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని, పెండింగ్ కేసులను త్వరితంగా పరిష్కరిస్తూ పెండింగ్ కేసుల సంఖ్య తగ్గించడానికి ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీసు అధికారులతో నిర్వహించిన నెలవారి నేర సమీక్షా సమావేశంలో ఆమె మాట్లాడారు. పెండింగ్ లో ఉన్న (అండర్ ఇన్వెస్టిగేషన్) కేసులలో గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసుల గురించి అడిగి, గ్రేవ్ నాన్ గ్రేవ్ కేసులలో ఇన్వెస్టిగేషన్ చేసేటప్పుడు ప్రతి కేసులో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ తో పూర్తి పారదర్శకంగా చేయాలన్నారు. కేసు నమోదు నుండి చార్జిషీట్ వరకు ప్రతి విషయాన్నికూలంకుషంగా పరిశోధన చేసి ఫైనల్ చేయలని పేర్కొన్నారు. ఫోక్సో, గ్రేవ్ కేసుల్లో త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయాలని అన్నారు. ప్రతి అధికారికి పూర్తి ఇన్వెస్టిగేషన్, స్టేషన్ మేనేజ్మెంట్ తెలిసి ఉండాలని సూచించారు. అవసరమైతే సంబంధిత న్యాయమూర్తులను స్వయంగా కలిసి కేసుల పరిష్కారానికి మరింత చొరవ చూపాలని సూచించారు. దీర్ఘకాలంగా పెండింగులో ఉన్న కేసులపై ప్రత్యేక దృష్టి సారించి వెంటనే వాటిని పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని,పెండింగ్ కేసుల విషయంలో నిరంతర పర్యవేక్షణ ఉంటుందని, కొత్త కేసులతో పాటు చాలా కాలంగా పెండింగ్ కేసులను ఎప్పటికప్పుడు సమీక్షించడం ద్వారా కేసుల సంఖ్య తగ్గించే దిశగా అన్ని స్థాయిల అధికారులు పని చేయాలన్నారు. తెలంగాణ రాష్ట పోలీసు శాఖ చేపట్టిన 16 ఫంక్షనల్ వర్టికల్స్ రిసెప్షన్, క్రైమ్ వర్టికల్, టెక్ టీమ్, స్టేషన్ రైటర్, కోర్టు డ్యూటీ ఆఫీసర్, తదితర వర్టికల్స్ పటిష్ట అమలు పరుస్తూ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుంటూ ప్రజలకు అందుబాటులో ఉంటూ సంవర్ధవంతమైన సేవలు అందజేస్తు సత్వర న్యాయం చేసేలా కృషి చేయాలని అన్నారు. కమ్యునిటీ పోలిసింగ్ ద్వారా గ్రామాలలో సిసిటీవి లు ప్రాముఖ్యత అవగాహన కల్పిస్తూ ఏర్పాటుకు కృషి చేయాలని సూచించారు. అదే విధంగా మహిళల భద్రతకు మరింత భరోసా కల్పిస్తూ వారి రక్షణ ప్రధాన ధ్యేయంగా నాణ్యమైన, సత్వర సేవలు అందించాన్నారు. సైబర్ క్రైమ్, డయల్ 100 వాటి వినియోగంపై విద్యార్ధులు, ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. విజిబుల్ పోలీసింగ్, పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించకుండా చర్యలు తీసుకోవాలని, దొంగతనాలు జరగకుండా పాత నేరస్తుల కదలికలపై నిఘా ఉంచాలన్నారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానాన్ని అనుసరించాలని, ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, వారి ఫిర్యాదులను స్వీకరించి జవాబుదారీగా ఉండాలని తెలిపారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా ప్రతీ రోజు డ్రంక్ అండ్ డ్రైవ్ లు నిర్వహించాలని, ఓవర్ స్పీడ్, ట్రిపుల్ డ్రైవింగ్,మైనర్లు వాహనాలు నడుపుట లాంటి వాటిపై ప్రత్యేక దృష్టి పెట్టి స్పెషల్ డ్రైవ్ లు నిర్వహించాలని అన్నారు. అసాంఘిక కార్యకలాపాలు గంజాయి, జూదం, పి.డి.యస్ రవాణా లాంటి వాటిపై ప్రత్యేక దృష్టి సారించి పటిష్టమైన చర్యలు తీసుకోవడం జరుగుతున్నదని తెలిపారు. రిపీటెడ్ గా ఇలాంటి నేరాలకు పాల్పడే వారిపై పిడి యాక్ట్ ను నమోదు చేస్తామని హెచ్చరించారు. అలాగే ఈ నెల 30 న నిర్వహించే జాతీయ లోక్ అదాలత్ లో రాజీ పడదగిన చిన్న చిన్న కేసులలో సత్వర న్యాయం జరుగుతుందని,కక్షి దారులకు అందరూ సద్వినియోగం చేసుకోవాలి సూచించారు. ఈ సమావేశంలో నల్లగొండ డీఎస్పీ శ్రీధర్ రెడ్డి, మిర్యాలగూడ డిఎస్పీ వెంకటగిరి, డి.సి.ఆర్.బి డిఎస్పీ సైదా నాయక్, సిఐ లు మరియు యస్ఐ లు పాల్గొన్నారు.

'ఇండియా కూటమి దేశ ప్రతిష్టను దిగజారుస్తోంది'

నవతెలంగాణ-మిర్యాలగూడరూరల్



పార్లమెంట్ భవనం మెట్లపై దేశ ఉప రాష్ట్రపతి జగదీష్ ధన్‌ఖడ్‌ను అనుకరిస్తూ హాస్య ప్రదర్శన చేసి అవమానిస్తూ ఇండియా కూటమి దేశ ప్రతిష్టను దిగజారుస్తుందని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సాధినేని శ్రీనివాస్‌రావు అన్నారు. పార్లమెంట్‌లో ఇండియా కూటమి చర్యల పట్ల గురువారం పట్టణంలోని బస్టాండ్ ఎదుట బీజేపీ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అవినీతి, స్కాములు లేకుండా భారతదేశాన్ని అత్యున్నత స్థానంలో నిలిపిన దేశ ప్రధానిని, కేంద్ర ప్రభుత్వాన్ని అబాసుపాలు చేయాలని ఇండియా కూటమి చూస్తుందన్నారు. ఐటీ దాడిలో రూ.550కోట్లు దొరికిన కాంగ్రెస్ నాయకుడు దిరజ్‌సాహు విషయంపై పార్లమెంట్‌లో చర్చ జరకుండా కాంగ్రెస్ నాయకులు దేశ ప్రజలను పక్కదారి పట్టించే ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. ఈ చర్యలను ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. దేశంలో ఎలాంటి ఉగ్రవాద దాడులు జరగకుండా కాపాడుతున్న బీజేపీ ప్రభుత్వాన్ని, మోది నాయకత్వాన్ని ప్రజలు మరోసారి ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు చిలుకూరి శ్యామ్, రేపాల పురుషోత్తం, కనపర్తి సత్యప్రసాద్, యాదగిరిరెడ్డి, మూల రాజిరెడ్డి, యాదమ్మ, జవ్వాజి సత్యనారాయణ, సైదులు, కంచుకొమ్ముల వేణు, రవి, రాంప్రసాద్, చిల్లంచర్ల అబి. బభరత్‌లు పాల్గొన్నారు.

అంగన్వాడీ కేంద్రంలో అన్నప్రాసన



నవతెలంగాణ-నాంపల్లి

మండలంలోని మెల్లవాయి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో గురువారం చిన్నారులకు సూపర్వైజర్ విజయలక్ష్మి అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విజయలక్ష్మి మాట్లాడుతూ పౌష్టిక ఆహారం అందించడం ద్వారానే చిన్నారులు ఆరోగ్యంగా ఉంటారని అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందించే పౌష్టిక ఆహారాన్ని చిన్నారులకు అందించి ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ స్వప్న, కలమ్మ, పిల్లలు, తల్లులు పాల్గొన్నారు.

పలు కుటుంబాలకు ఎంపీటీసీ పరామర్శ

నవతెలంగాణ-మర్రిగూడ



మర్రిగూడ మండలంలోని మేటిచందాపురం గ్రామానికి చెందిన గొట్టిముక్కల మల్లయ్య,నామాపురం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బాలయ్య తల్లి బాలం పాపమ్మ గురువారం అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎంపీటీసీ ఊరిపక్క సరితా నగేష్ మృతదేహాలకు పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. తన చిన్మయి హాస్పిటల్ లో ఉచితంగా వారికి వైద్య సేవలను అందించినట్లు ఎంపీటీసీ తెలిపారు. ఆయన వెంట ఎస్ ఎస్ సి ఎస్ చైర్మన్ బాలం నరసింహ, బిఆర్ఎస్ నాయకులు లప్పంగి బిక్షం ఉన్నారు.



యాసంగి పంటలకు నీరివ్వాలి

- మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి

నవతెలంగాణ-దామరచర్ల

సాగర్ ఆయకట్టు కింద యాసంగి పంటకు ఆరుతడి నీళ్ల విడుదల చేయాలని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి కోరారు. దామరచర్ల లో గురువారం జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు, సాగర్‌లో నీళ్ల లేకపోతే కర్ణాటక ప్రాజెక్టు ద్వారా ఆ రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడి విడుదల చేసే ప్రయత్నాలు చేయాలని లేనిపక్షంలో సాగర్ ఆయకట్టు కింద ఉన్న రైతులకు నష్టం జరుగుతుంద న్నారు. ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాలలో రాష్ట్ర సమగ్ర అభివృద్ధి చెందే విధంగా నిర్ణయాలు చర్యలు తీసుకోవాలని అన్నారు.గత ప్రభుత్వం చేసిన తప్పులను సరిదిద్దుకొని, ఈ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సమస్యలను పరిష్కరించడంలో చిత్తశుద్ధితో పనిచేయాలని అన్నారు. అదేవిధంగా జిల్లా, నియోజకవర్గ స్థాయిలో అఖిలపక్ష సమావేశాలు ఏర్పాటు చేసి అందరి సలహాలు సూచనలు తీసుకొని ప్రభుత్వం పని చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ సమావేశాలలో ప్రతిపక్ష పార్టీల సభ్యులను సుమారు 22 మందిని ఏకపక్ష ధోరణిలో సస్పెండ్ చేయడాన్ని నిరసన రేపు ఇండియా కూటమి పిలుపులో భాగంగా జిల్లాలోని అన్ని మండల పట్టణ కేంద్రాలలో నిరసన కార్యక్రమాలు జరుపుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్ జిల్లా కమిటీ సభ్యులు రవి నాయక్, పార్టీ మండల కార్యదర్శి వినోద్ నాయక్, సైదులు సీనియర్ నాయకులు పాపా నాయక్, ఎర్ర నాయక్, కోటిరెడ్డి, ఖాజా, దయానంద్, సుభాని, కరీం మునిసా తదితరులు పాల్గొన్నారు.



ఓటు హక్కుపై చర్చ జరగాలి

నవతెలంగాణ-దేవరకొండ

జాతీయ పర్వదినాలలో ఓటు హక్కు పై చర్చ జరగాలని ప్రజాస్వామ్య ఫోరం తెలంగాణ రాష్ట్ర కన్వీనర్, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి చొల్లేటి ప్రభాకర్ అన్నారు. గురువారం స్థానిక ఎం కె ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో రాజనీతి శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో రాజ్యాంగ ప్రభుత్వం-ఓటు హక్కు అనే అంశంపై కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రమావత్ రవి అధ్యక్షతన జరిగిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు.విద్యార్థులకు ఓటు హక్కు ప్రాధాన్యత గురించి వివరించారు. రాజ్యాంగంలోని ప్రాథమిక అంశాలు, ఆర్టికల్స్, చట్టాలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలన్నారు. ఓటు హక్కు పై జనవరి 25 ఓటర్స్ డే సందర్భంగా కాకుండా, జాతీయ పర్వదినాలలో కూడా చర్చ జరగాలన్నారు. జనాభా ప్రాతిపాదికంగా రాజకీయ పార్టీలు టికెట్లు కేటాయించాలన్నారు. ఓటర్లలో మార్పు రావాలని ఆయన పిలుపునిచ్చారు. పత్రికలు, మేధావులు ఓటు అమ్ముకోకుండా ఓటర్లకు అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు. అనంతరం కళాశాల అధ్యాపక ,అధ్యాపకేతర బృందం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, సిబ్బంది విద్యార్థినీ. విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

చెర్వుగట్టు హుండీ ఆదాయం రూ. 27.72 లక్షలు



నవతెలంగాణ-నార్కట్‌పల్లి

శ్రీ పార్వతీజడలరామలింగేశ్వర స్వామి దేవస్థానము, చెర్వుగట్టు నందు భక్తులు సమర్పించిన కానుకల హుండీనీ గురువారము గట్టుక్రింద అమ్మవారి ఆలయ హుండీలు, గట్టుపైన శ్రీ స్వామివారి ఆలయ హుండీలను లెక్కించారు. గట్టు క్రింద అమ్మవారి ఆలయ హుండీ ఆదాయము రూ.3,94,730/- లు, గట్టుపైన స్వామివారి ఆలయ హుండీ ఆదాయము రూ. 23,77,510 లు మొత్తం 28 రోజులకు గాను రూ. 27,72,240/- లు (అక్షరాలా ఇరవై ఏడు లక్షల డెబ్బై రెండు వేల రెండు వందల నలభై మాత్రమే) లు అన్నదానము హుండీ ఆదాయము రూ.55,002/- లు వచ్చినవి. ఇట్టి హుండీల లెక్కింపుకార్యక్రమంలో దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎస్. నవీన్, దేవాదాయ శాఖ నల్లగొండ డివిజన్ పరిశీలకురాలు ఎమ్. వెంకటలక్ష్మి, నందిగామ శ్రీ దుర్గ శివసాయి సేవా సమితి సభ్యులు, ఐ.డి.బి.ఐ., చెర్వుగట్టు బ్రాంచి సిబ్బంది , దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు.

దళితబంధు గ్రౌండింగ్‌కు సీఎం ఆదేశాలివ్వాలి

దళిత బంధు సాధన సమితి నాయకులు పాలడుగు నాగార్జున

నల్లగొండలో అంబేద్కర్ విగ్రహం ముందు నిరసన

నవతెలంగాణ నల్గొండ కలెక్టరేట్



నల్లగొండ నియోజక వర్గంలోని దళితబంధు లబ్ధిదారులు 1055 మందికి జిల్లా కలెక్టర్ ద్వారా ప్రొసీడింగ్ ఇచ్చి లబ్ధిదారుల ఎంపిక పూర్తి అయినందున నిధులను విడుదల చేయాలని ముఖ్యమంత్రికి విన్నవిస్తూ నల్లగొండ భాస్కర్ టాకీస్ చౌరస్తా వద్ద గల అంబేద్కర్ విగ్రహం వద్ద బుధవారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా దళిత బంధు సాధన సమితి నాయకులు పాలడుగు నాగార్జున, బకరం శ్రీనివాస్, కాంచనపల్లి విమలమ్మ, అద్దంకి రవీందర్ మాట్లాడుతూ ప్రభుత్వం నిబంధనల ప్రకారంగా నల్లగొండ నియోజకవర్గంలో దళిత బంధు లబ్ధిదారులను ఎంపిక చేయడం జరిగిందని, ఎస్సీ కార్పొరేషన్ నిధులు కూడా రావడం జరిగిందని ముఖ్యమంత్రి వెంటనే గ్రౌండింగ్ పూర్తి చేయుటకు ఆదేశాలు ఇవ్వాలని కోరారు. లేనిపక్షంలో లబ్ధిదారుల కుటుంబాల చేత ఆందోళన పోరాటాలు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దళిత బంధు లబ్ధిదారులు పాల్గొన్నారు.



శుభకార్యక్రమంలో ...మాజీ ఎమ్మెల్యే

నవతెలంగాణ-చింతపల్లి

గురువారం చింతపల్లి మండలంలోని ప్రశాంతపూరి తండా కు చెందిన ఇస్లావత్ సీతా, వస్య నాయక్ కుమారుడు రాజురిషికల రిసెప్షన్ కార్యక్రమంలో పాల్గొని నూతన వదువరులను దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్, కేతావత్ బిల్యా నాయక్ ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి, స్థానిక ఎంపిటిసి శ్వేత శ్రీశైలం గౌడ్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కొండల్ నాయక్, శ్రీను నాయక్, ముద్దం జోగయ్య గౌడ్, నిరంజన్ గౌడ్, స్థానిక సర్పంచ్ కేతావత్ బంగారి జగన్ నాయక్, ఉప సర్పంచ్ పరమేష్, రాజు నాయక్, మోతిరాం, జైపాల్ నాయక్ కాంగ్రెస్ నాయకులు కిషన్ నాయక్, రూప్సింగ్ నాయక్, కేతావత్ నరసింహ నాయక్ మరియు వివిధ పార్టీ నాయకులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రేపు జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం

నవతెలంగాణ-నల్గొండటౌన్

నల్గొండ జిల్లా సర్వసభ్య సమావేశం ఈనెల 23న శనివారం జిల్లా కేంద్రంలోని జెడ్పి సమావేశం హాల్లో నిర్వహిస్తున్నట్లు జిల్లా పరిషత్ చైర్మన్ బండ నరేందర్ రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి రాష్ట్ర రోడ్డు భవనములు, సినిమా ట్రోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తో పాటు జిల్లా శాసనసభ సభ్యులు పాల్గొంటారని పేర్కొన్నారు. సమావేశానికి జడ్పిటిసిలు, ఎంపీపీలు సకాలంలో హాజరుకావాలనిఅన్నారు. పూర్తి సమాచారంతో జిల్లా అధికారులు సమావేశానికి హాజరుకావాలని కోరారు.

ఐదవ తరగతిలో ప్రవేశాలకు నోటిఫికేషన్

నవతెలంగాణ-నల్గొండకలెక్టరేట్

తెలంగాణ ప్రభుత్వం చే నడపబడుతున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, జనరల్ గురుకుల పాఠశాలలో ఐదవ(5) తరగతి ప్రవేశ పరీక్ష కోసం నోటిఫికేషన్ వెలువడింది అని తిప్పర్తి గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ తీగల అంజయ్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తు చేసుకునేందుకు జనవరి 6వ తేదీ వరకు గడువు ఉందని, పరీక్ష ఫిబ్రవరి 11వ తేదీన ఉంటుందని తెలిపారు. విద్యార్థులు 2023 - 24 విద్యా సంవత్సరంలో 4వ తరగతి చదువుతూ ఉండాలని పేర్కొన్నరు.



ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన స్టీరింగ్ కమిటీ మెంబర్‌గా రమేష్ కుమార్

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్

భారత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి విశ్వ కర్మ యోజన స్టీరింగ్ కమిటీ మెంబర్ గా నియమితులైన ఎడ్ల రమేష్ కుమార్ ను గురువారం పట్టణంలోని బృందావన్ గార్డెన్ లో నిర్వహించిన బిజెపి ముఖ్య కార్యకర్తల సమావేశంలో పార్టీ ముఖ్య నాయకులు సన్మానించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ ప్రధానమంత్రి మోడీ ప్రతిష్టాత్మంగా తీసుకువచ్చిన ఈ పథకానికి నియోజకవర్గం లో అర్హత కలిగిన వారు తప్పక దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. పార్టీ కోసం పనిచేసే వారికి బీజేపీలో తప్పక గుర్తింపు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సాధినేని శ్రీనివాసరావు, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు రేపాల పురుషోత్తం రెడ్డి, బిజెపి స్టేట్ కౌన్సిల్ నెంబర్ కనపర్తి సత్యప్రసాద్, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు సీతారాంరెడ్డి, బిజెపి కౌన్సిలర్ చిలుకూరు శ్యామ్ రమాదేవి, బీజేపీ దళిత మోర్చా జిల్లా కార్యదర్శి మంద శివ, బీజేవైఎం అసెంబ్లీ కన్వీనర్ పెదమాం భరత్, సజ్జల నాగిరెడ్డి, పులి విద్యాసాగర్, జానకిరామ్ రెడ్డి, జంగాలి రవి, సత్యనారాయణ, నరేష్, సోములు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

ఫర్టిలైజర్ అక్రమదందాను అరికట్టాలి

సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొండేటి శ్రీను

నవతెలంగాణ-నిడమనూరు



మండలంలోని అనేక గ్రామాలలో అనుమతులు లేకుండా ఫర్టిలైజర్ దుకాణాలు నిర్వహిస్తున్నారని, నకిలీ పురుగు మందులు, ఎరువులు విక్రయిస్తూ రైతులను మోసం చేస్తున్నారని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొండేటి శ్రీను మండల కార్యదర్శి కందుకూరి కోటేష్‌లు ఆరోపించారు. గురువారం మండల కేంద్రం లో మండల కమిటీ ఆధ్వర్యంలో ఫర్టిలైజర్ షాపుల అక్రమ దందాలను అరికట్టాలని మండల అగ్రికల్చర్ అధికారికి వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ మండలంలోని ఎర్రబెల్లి, గుంటుపల్లి, ముకుందాపురం, పార్వతిపురం, తుమ్మడం నిడమనూరు తదితర గ్రామాలలో ఎలాంటి అనుమతి లేకుండా ఫర్టిలైజర్ షాపులను నిర్వహిస్తున్నారని, రసీదులు ఇవ్వకుండా అధిక ధరలకు నకిలీ విత్తనాలు పురుగుమందులు ఎరువులను అమ్ముతున్నారని అన్నారు. ఆయా గ్రామాలలో ఫర్టిలైజర్ యజమానులు రైతులకు అధిక వడ్డీలకు పెట్టుబడుల నిమిత్తం ఎరువులు పురుగు మందులను ఇచ్చి పండిన పంటలను తమకే విక్రయించాలని బలవంతం చేస్తున్నారని, మార్కెట్ ధరల కన్నా తక్కువకు కొనుగోలు చేస్తూ రైతులను తీవ్రంగా మోసం చేస్తున్నారని వారన్నారు. పెట్టుబడులకు అధిక ధరలకు ఎరువులను ఇచ్చి తమకే ధాన్యాన్ని అమ్మాలని చెప్పి ఫర్టిలైజర్ యజమానులు అక్రమ దందాలకు పాల్పడుతున్నారని, రైతుల రెండు విధాలుగా నష్టపోతున్నారని వారన్నారు. ధాన్యం డబ్బులు త్వరగా చెల్లించకుండా రైతులకు వడ్డీల భారం అధిక మయ్యేవిధంగా వ్యవరిస్తున్నారని వారన్నారు. లైసెన్సు లేని వ్యాపారులు ఆయా గ్రామాల్లో విచ్చలవిడిగా ఊరుకు మూడు నాలుగు ఫర్టిలైజర్ దుకాణాలను నిర్వహిస్తూ ఎలాంటి అనుభవం లేని దుకాణదారులు ఏదో ఒక మందులు ఇచ్చి, అధిక ధరలు నాసిరకం మందులు అమ్మి సొమ్ము చేసుకుంటూ రైతులను మోసం చేస్తున్నారని వారన్నారు. పెట్టుబడికి రెండింతల లావాదాయకంగా ఉన్న ఈ అక్రమ దందాకు మండల జిల్లా వ్యవసాయ ఉన్నతాధికారుల పర్యవేక్షణ లేకపోవడం కారణమని, వారన్నారు. గ్రామాలలో బెల్ట్ షాపుల మాదిరి ఫర్టిలైజర్ దుకాణాలు వెలిసి రైతులను తీవ్రంగా మోసం చేస్తున్నప్పటికీ ఫర్టిలైజర్ యజమానులు ఇచ్చే ముడుపులకు వ్యవసాయ అధికారులు చోద్యం చూస్తున్నారని, అన్నీ తెలిసిన వారిపై చర్యలు తీసుకోవడం లేదని వారు అన్నారు. ఫర్టిలైజర్ దుకాణ యజమానుల అక్రమ దందాలను అరికట్టి రైతులను ఆదుకోవాలని, లేకుంటే ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు కోమండ్ల గురువయ్య, మలికంటి చంద్రశేఖర్, కుంచెం శేఖర్, కోదండ చరణ్ రాజు, పుల్లయ్య, లింగయ్య పాల్గొన్నారు.

5
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ రీజియన్
శుక్రవారం డిసెంబర్ 22, 2023 www.navatelangana.com

మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-మర్రిగూడ

మర్రిగూడ మండలం వట్టిపల్లి గ్రామానికి చెందిన తుప్పరి మహాలక్ష్మి(అమ్ములు)(14)తీవ్రమైన డెంగ్యూ జ్వరంతో గత వారం రోజులగా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందడంతో గ్రామంలో విషాద వాతావరణం నెలకొన్నది. తండ్రి తుప్పరి సత్తయ్య వికలాంగుడు. గురువారం సహచరుల ద్వారా విషయం తెలుసుకున్న పగడాల కనకయ్య మెమోరియల్ ఫౌండేషన్ చైర్మన్ పగడాల ముత్తు దహన సంస్కారాల నిమిత్తం పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని మృతురాలి తండ్రికి అందించి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. భవిష్యత్తులో ఏ ఇబ్బంది ఉన్నా తనను సంప్రదించాలని కుటుంబ సభ్యులకు భరోసా కల్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులతో పాటు గ్రామస్తులు పగడాల ముత్తు కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ వైస్ చైర్మెన్ మాద్గుల శిరీష, ట్రెజరరి పగడాల కళ్యాణ్, మొగిలి కిషన్, ఉప సర్పంచ్ శ్రీను, పాపయ్య, జాల గణేష్, తుప్పరి రఘు, తదితరులు పాల్గొన్నారు.

రైతులకు ఏకకాలంలో 2లక్షల రుణమాఫీ చేయాలి

నవతెలంగాణ-మునుగోడు

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తానని ఇచ్చిన హామీ ప్రకారం వెంటనే రైతులకు యాసంగి సాగు ఉపయోగపడే విధంగా ఏకకాలంలో 2 లక్షల రుణమాఫీ చేయాలని రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బండ శ్రీశైలం డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయాలని కోరారు. రబ్బీ ఖరీఫ్ సీజన్ లో రైతులకు అవసరమైన ఎరువులను విత్తనాలను సబ్సిడీ ధరలకు అందే విధంగా అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు.



విధుల నిర్వహణలో పటిష్టంగా పని చేయాలి

- గంజాయి నిర్మూలనలో ప్రతిఒక్కరూ భాగస్వామ్యం కావాలి
- విద్యాసంస్థల్లో యాంటీ డ్రగ్, యాంటీ నార్కోటిక్ కమిటీలు ఏర్పాటు
- ఎస్పీ రాహుల్ హెగ్డే

నవతెలంగాణ-సూర్యాపేట

పోలీసు అధికారులు, సిబ్బంది విదుల నిర్వహణ, కేసుల నమోదు లో లోపాలు లేకుండా పటిష్టంగా ప్రణాళిక ప్రకారం పని చేయాలని జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే అన్నారు.గురువారం స్థానిక జిల్లా పోలీసు కార్యాలయం లో అదనపు ఎస్పి నాగేశ్వరరావులతో కలిసి నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో నమోదౌవుతున్న కేసుల తీరుతెన్నులు, కేసుల స్థితిగతులు, పెండింగ్ కేసుల దస్త్రాలు, కేసుల ఆన్లైన్ నమోదు, పోలీసు పని విభాగాల నిర్వహణ, ఎన్ఫోర్స్మెంట్ ను ఆయన పరిశీలించారు. పెండింగ్ లో ఉన్న ప్రతి కేసు రికార్డు ను పరిశీలన చేసి త్వరితగతిన చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. నేరాల నివారణ, కేసుల దర్యాప్తులో లో కొత్త పద్ధతులు, అధునాతన సాంకేతికత అందుబాటులో ఉన్నాయని తెలిపారు. వనరులను సద్వినియోగం చేసుకుని నాణ్యమైన దర్యాప్తు చేయాలన్నారు.గంజాయి నిర్మూలనలో భాగంగా విద్యాసంస్థలల్లో, కమ్యూనిటీ ఏరియాల్లో యాంటీ నార్కోటిక్ కమిటీలు ఏర్పాటు చేయాలని దీనికి సంభందించి విద్యాసంస్థలకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఇంజనీరింగ్, డిగ్రీ కళాశాలలో గంజాయి నిర్మూలన అంశంపై ఫ్లెక్సీలు పెట్టించాలని పేర్కొన్నారు. జిల్లాలో గంజాయి లేకుండా గంజాయి రహిత జిల్లాగా చేయడానికి ఎక్కువగా ఫోకస్ చేయాలని కోరారు. గంజాయి, నార్కోటిక్ పదార్థాల నివారణకు జిల్లా నార్కోటిక్ పదార్థాల నిరోధక కమిటీ తో సమన్వయంతో పని చేయాలని తెలిపారు. గతంలో గంజాయి సరఫరా చేసిన వారిపై, గంజాయి వినియోగించిన వారిపై నిరంతర నిఘా ఉంచి కౌన్సిలింగ్ ఇవ్వాలని పేర్కొన్నారు. అక్రమ రవాణా, అక్రమ కార్యకలాపాలు జరగకుండా చూడాలన్నారు. గంజాయి నిర్మూలనలో ప్రతిఒక్కరూ భాగస్వామ్యం కావాలని కోరారు. గంజాయి రవాణా, సరఫరా, వినియోగం పై పోలీసు, డయల్ 100 కు సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.జిల్లాలో ఉన్న పాత నేరస్తులు, అక్రమ వ్యాపారులు, అలవాటుగా నేరాలు చేసే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పోలీసు ఫంక్షన్ వర్టికల్ పని విభాగాలను సమర్ధవంతంగా నిర్వహించాలన్నారు, విజువల్ పోలీసింగ్ ద్వారా ప్రజలకు చేరువై స్నేహపూర్వక పోలీసు విధానం తో ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. ప్రతి పిర్యాదు పై స్టేషన్ హౌజ్ అధికారి స్వయంగా బాదితునితో మాట్లాడాలని పేర్కొన్నారు. పెట్రోకార్, బ్లూ కోట్స్ సిబ్బంది సేవలను సమర్థవంతంగా వినియోగించాలని తెలిపారు..ఈ సమావేశంలో సబ్ డివిజన్ డిఎస్పీ లు నాగభూషణం, ప్రకాష్, డీసీఆర్బీ డిఎస్పీ రవి, సైబర్ సెక్యూరిటీ డిఎస్పీ శ్రీనివాస్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రాజేష్, మహేష్, సీసీఎస్ ఇన్స్పెక్టర్ నాగార్జున, సర్కిల్ ఇన్స్పెక్టర్ లు తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన విత్తనాలు, ఎరువులు క్రయించాలి

- జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్ కుమార్

నవతెలంగాణ-నార్కట్పల్లి



ఫెర్టిలైజర్ స్ అదికృత డీలర్లు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు విక్రయించాలని జిల్లా వ్యవసాయ అధికారి పి శ్రవణ్ కుమార్. పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలోని రైతు వేదికలో ఫెర్టిలైజర్స్ అధికృత డీలర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. రైతులకు అందుబాటులో విత్తనాలు ఎరువులు ఉంచాలని నాసిరకం వస్తువులను విత్తనాలు ఎరువులను విక్రయిస్తే శాఖా పరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతులకు నాణ్యమైన విత్తనాల పట్ల అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. నాణ్యమైన వంగడాల వాడడం వల్ల రైతులకు పంట దిగుబడి పెరుగుతుందని చెప్పారు. ఈ సమావేశంలో మండల వ్యవసాయ అధికారి ఎడవల్లి గిరిప్రసాద్, ఏఈఓ లియఖత్ అలి డీలర్లు పాల్గొన్నారు.

అంగన్వాడీలో అన్నప్రాసన

నవతెలంగాణ-మర్రిగూడ

మర్రిగూడ మండలం కుదాభక్షపల్లి గ్రామంలోని కుదాభక్షపల్లి-2 అంగన్వాడీ కేంద్రంలో గురువారం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఆరు నెలల చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు .ఐసిడిఎస్ సూపర్వైజర్స్ యశోద,పద్మ పోష కాహారం పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆంబోతు సుధాకర్ నాయక్, ఉప సర్పంచ్ పార్వతమ్మ గిరేష్,పంచాయతీ కార్యదర్శి మల్లేష్,అంగన్వాడీ టీచర్ విజయ, తదితరులు పాల్గొన్నారు.

ఆ నలుగురే...టార్గెట్

- ఏపీఓలను వేధిస్తున్న పీడీ
- కలెక్టర్ ను కలిసిన ఏపీఓల అసోసియేషన్
- చర్చకు వచ్చిన పలు అంశాలు
- అవినీతిపై ఎంక్వైరీ చేపిస్తామని హామీ



నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ లో జరుగుతున్న అవినీతిని ప్రశ్నిస్తే ఇక అంతే సంగతులు.. వారు ఆమె ఆగ్రహానికి గురికావాల్సిందే. చెప్పింది వినాల్సిందే. ఇటీవలే డిఆర్డిఓ లో జరుగుతున్న అవినీతి, అక్రమాలపై పత్రికలలో వస్తున్న కథనాలకు అసహనానికి గురైన పీడీ ఏపీఓలే తమ విషయాలను బయటకి చెబుతున్నారంటూ ఏపీఓలను టార్గెట్ చేస్తున్నట్లు సమాచారం. అందులో నలుగురు ఏపీఓ లను టార్గెట్ చేస్తూ వారిని వేధిస్తున్నట్లు తెలిసింది. మంగళవారం జిల్లా కేంద్రంలోని డిఆర్డిఓ కార్యాలయంలో జిల్లా ఇన్చార్జి కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ ఆధ్వర్యంలో ఉపాధి హామీ పథకం పై రివ్యూ సమావేశం జరిగింది. రివ్యూ సమావేశం ముగిసిన అనంతరం కలెక్టర్ వెళ్లిపోగానే నలుగురు ఏపీవోలు విధులను సక్రమంగా నిర్వహించడం లేదంటూ వారిపై ఆగ్రహం వ్యక్తం చేసినట్లు సమాచారం. అందులో ఓ మండలానికి చెందిన ఏపీవోను సస్పెండ్ చేయాలని ఆర్డర్ కాఫీ తయారు చేసి కలెక్టర్ కు ఫైలను కూడా అదే సాయంత్రం పంపడం గమనార్హం. అయితే బుధవారం ఏపీవో ల అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా ఇన్చార్జి కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ ను కలిసి వారు చేస్తున్న విధులు, డిఆర్డిఓ లో జరుగుతున్న అవినీతి కథనాలపై ఇన్చార్జి కలెక్టర్ వద్ద ప్రస్తావించినట్లు తెలిసింది. ఏపీవోలు జిల్లా, రాష్ట్ర ప్రోగ్రెస్ రిపోర్టులను చూయించి విధుల నిర్వహణపై కలెక్టర్ కు వివరించినట్లు కలెక్టరేట్ లోని పలువురు ఉద్యోగులు పేర్కొంటున్నారు. పత్రికలలో కథనాలు రావడంతోనే ఫ్రస్టేషన్ కు గురైన పిడి తమపై ఆరోపణలు చేస్తుందని కలెక్టర్ కు వివరించారు. ఏపీవోలు చూయించిన ప్రోగ్రెస్ రిపోర్ట్ ను చూసి సంతృప్తి చెందిన కలెక్టర్ ఏపీవో పై చర్యలు ఏమీ ఉండవని, విధులు సక్రమంగా, మరింత బాధ్యతయుతంగా నిర్వహించాలని సూచించినట్లు తెలిసింది.అయితే డిఆర్డిఓ లో జరుగుతున్న అవినీతి అక్రమాలపై మాత్రం విచారిస్తామని తెలిపినట్లు తెలిసింది.

సిఐడి కంటే ఎక్కువే ఎంక్వయిరీ

డిఆర్డిఓ కార్యాలయంలో జరుగుతున్న అవినీతి, అక్రమాలు, సిబ్బంది వేధింపులు, నిధుల డ్రా, తదితర విషయాలు బైటికి ఎలా వెళుతున్నాయని తన వారైనా ఒకరిద్దరు సిబ్బందితో చర్చించిన పీడీ అనంతరం తన మాట వినని సిబ్బందిపై నిగా పెట్టడమే కాకుండా సిఐడి ఎంక్వయిరీ కంటే ఎక్కువే ఎంక్వయిరీ చేస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. తన మాట వినని సిబ్బంది కాల్ డేటాను తెప్పించుకొని ఎవరు ఎవరితో మాట్లాడుతున్నారో తెలుసుకొని టార్గెట్ చేస్తుందని ఆరోపణలు వస్తున్నాయి. దీంతో కార్యాలయ సిబ్బంది,ఉద్యోగులు, అధికారులు ఎవరితో మాట్లాడాలన్నా భయభ్రాంతులకు గురవుతున్నారని పలువురు చర్చించుకుంటున్నారు.



ఉద్యమానికి సేవలందించిన నేతల జీవితం ఉపాధ్యాయులకు ఆదర్శప్రాయం

- టీఎస్యూటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాములు

నవతెలంగాణ-సూర్యాపేట

ఉపాధ్యాయ ఉద్యమానికి ఎనలేని సేవలందించిన ఎంఏకే దత్,షేక్ సాబ్జి ల జీవితం ఉపాధ్యాయులకు ఆదర్శ ప్రాయమని టీఎస్యూటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సిహెచ్.రాములు కొనియాడారు. గురువారం స్థానిక జిల్లా సంఘ కార్యాలయంలో జరిగిన ఎంఏకే దత్ (యుటిఎఫ్ పూర్వ రాష్ట్ర కార్యదర్శి) కామ్రేడ్ షేక్ సాబ్జి (యుటిఎఫ్ మాజీ రాష్ట్ర అధ్యక్షులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఆంధ్ర ప్రదేశ్) ల సంస్మరణ సభ లో ఆయన మాట్లాడారు.ఈ సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాల అలంకరించి ఘనంగా నివాళులర్పించారు. జిల్లా కోశాధికారి జి వెంకటయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ అనిల్ కుమార్, రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు జే యాకయ్య, జిల్లా ఉపాధ్యక్షులు అరుణ భారతి ,జిల్లా కార్యదర్శి సిహెచ్ వీరారెడ్డి, వెంకన్న, బీ పాపిరెడ్డి, బి ఆడం, వి రమేష్, అకాడమిక్ కమిటీ కన్వీనర్ ఆర్ శ్రీను ,వివో టి టి కన్వీనర్ డీలాలు, సోషల్ మీడియా కన్వీనర్ బి శ్రీనివాస్ చారి ,సాంస్కృతిక కమిటీ కన్వీనర్ బి ఆనంద్, కరుణాకర్ రెడ్డి, ఏ సీనయ్య, సైదా, అంజయ్య, గోవర్ధన్, యాదయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

హమాలీ చార్జీల తగ్గింపు అన్యాయం

- కార్గో సెంటర్ ముందు వర్కర్ల నిరసన
- స్టేషన్ మేనేజర్కు వినతి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



నిత్యవసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతుంటే హమాలీ కూలి రేట్లు పెంచాల్సిన ఆర్టీసీ కార్గో హమాలి చార్జీలు తగ్గించడం అన్యాయమని తెలంగాణ ఆల్ హమాలీ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి, ఆర్టీసీ పోర్టర్స్ హమాలి యూనియన్ డిపో గౌరవాధ్యక్షులు దండెంపల్లి సత్తయ్య అన్నారు. గురువారం నల్లగొండ ఆర్టిసి డిపోలోని కార్గో సెంటర్ ముందు హమాలీలతో కలిసి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం బస్ స్టేషన్ మేనేజర్ నరేందర్ కు వినతి పత్రం సమర్పించారు. గత 30 సంవత్సరాల పైగా బస్టాండ్లో సరుకులు పార్సల్స్ ఎగుమతి, దిగుమతులు చేస్తూ జీవనోపాధి పొందు తున్నారని అన్నారు. ఆర్టీసీ గతంలో ఏఎస్ఎల్, ప్రస్తుతం కార్గో ద్వారా సరుకుల రవాణా జరిగే సందర్భంలో ఎగుమతి- దిగుమతులు చేస్తున్న హమాలీల కు సరైన కూలి రేట్లు చెల్లించక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ఒక పార్సెల్ కనీస రేటు 10 రూపాయలు ఉండి దాని బరువు పెరిగే కొద్దీ కూలి పెరుగుతుండేదని అన్నారు. ఇప్పుడు దానిని సగానికి తగ్గిస్తూ ఐదు రూపాయలు చేసి హమాలీల జీవనాన్ని దెబ్బతీసే విధంగా వ్యవహరించడం సరైనది కాదని అన్నారు.ఈ నిరసన కార్యక్రమంలో టిఎస్ఆర్టిసి కార్గో పోటర్స్ హమాలి వర్కర్స్ యూనియన్ డిపో అధ్యక్షులు కట్ట శంకరయ్య, కార్యదర్శి కొంగ అంజయ్య, కోశాధికారి నర్సింహ, హమాలీలు మెరుగు యాదయ్య, శివమూర్తి, యాదగిరి, హుస్సేన్ కృష్ణయ్య, వెంకన్న,తదితరులు పాల్గొన్నారు.

నగదు బదిలీతో గొర్రెల పంపిణీ ప్రారంభించాలి

నవతెలంగాణ-మునుగోడు

ప్రభుత్వం వెంటనే నగదు బదిలీతో గొర్రెల పంపిణీ ప్రారంభించి గొల్ల కురుమలను ఆదుకోవాలని నల్లగొండ జిల్లా అధ్యక్షులు సాగర్ల మల్లేష్ డిమాండ్ చేశారు గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గొల్ల కురుమలకు గొర్రెల పంపిణీ చేసి కోటీశ్వరులను చేస్తామని చెప్పి మోసం చేసిన కేసీఆర్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పారు అని అన్నారు . పశుసంవర్ధక శాఖ లో మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఓ ఎస్డ్ కళ్యాణ్ ఫైల్స్ ను మాయం చేయడం సరైనది కాదు వెంటనే ఫైల్స్ మాయం సంబందించిన వారిపైన చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని కోరారు .నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే మిగిలి ఉన్న గొర్రెల పంపిణీ పథకంను సవరించి నగదు బదిలీ ద్వారా పంపిణీ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రంలో 2017లో ప్రారంభించి రెండేండ్లలో పంపిణీ చేస్తామని చెప్పి ఐదేండ్లు గడిచినా గొర్రెల పంపిణీ చేయలేదన్నారు.

కులగణన చేపట్టి.. రిజర్వేషన్లు పెంచాలి

- సీఎంకు వినతి అందజేసిన బీసీ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పానుగంటి విజయ్

నవతెలంగాణ-మునుగోడు

నూతన సీఎంగా బాధ్యతలు స్వీకరించిన రేవంత్ రెడ్డి తెలంగాణలో బీసీల సమస్యల పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని బీసీ కులగణనను చేపట్టి బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచాలని అ తరువాతే స్థానిక ఎన్నికలు నిర్వహించాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్, బీసీ ప్రతినిధుల బృందంతో కలిసి బీసీ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పానుగంటి విజయ్ కోరారు. అనంతరం పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బీసీ విద్యార్థుల పూర్తి బోధనా రుసుములు చెల్లించాలని, బీసీ గురుకులకు పక్క భవనాలు ఏర్పాటు చేసి నాణ్యత ప్రమాణాలను పెంచాలని కోరారు. మా అభ్యర్థనకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించి బీసీ ల అంశాలు,కులగణనపై త్వరలో నిర్ణయం తీసుకుంటామని తెలిపారు.బడుగు బలహీన వర్గాలకు ప్రభుత్వం అండగ ఉంటుంది అని అన్నారు.

'గాదరి కిషోర్ నోరు అదుపులో పెట్టుకోవాలి'

నవతెలంగాణ-శాలిగౌరారం

తిరుమలగిరి మండల కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ బుధవారం మాట్లాడిన అహంకారపూరితమైన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని, అతను నోరు అదుపులో పెట్టుకోకుండా ఇష్టానుసారంగా మాట్లాడితే నియోజకవర్గ ప్రజలు తన్ని తరిమేస్తారని, నల్లగొండ జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు గంధసిరి హరి నాగరాజు అన్నారు. ఈ సందర్భంగా గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ప్రజలు ఎన్నుకున్న ప్రజా ప్రతినిధులను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని, స్థానిక ఎమ్మెల్యే మందుల సామెలు మీద మాజీ శాసనసభ్యులు గాదరి కిషోర్ కుమార్ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. తుంగతుర్తి నియోజకవర్గ ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవించకుండా మధ్యంతర ఎలక్షన్లు వస్తాయని అనడం ఇది తుంగతుర్తి ప్రజల తీర్పును అవమానించడమేనని మధ్యంత్ర ఎలక్షన్లు వస్తాయి అని మాట్లాడడం వెనుక గాదరి కిషోర్ కుమార్ కుట్రలేందో బహిర్గతం కావాలన్నారు. ఎమ్మెల్యే మందుల సామేలు కు ఎలాంటి హాని జరిగిన మాజీ ఎమ్మెల్యే ఆయన అనుచరులే బాధ్యత వహించాలన్నారు. ఎమ్మెల్యే ఇలాంటి వ్యాఖ్యలు మరొకసారి మాట్లాడితే గాదరి కిషోర్ ని ఈ ప్రాంత పొలిమెరలు కూడా తాకనివ్వకుండా ప్రజలు బుద్ధి చెబుతారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఎంపీపీ పై వచ్చిన ఆరోపణల పై అధికారుల విచారణ

- దుకాణదారులను విచారించిన అధికారులు
- హాజరైన ఎంపీటీసీలు

నవతెలంగాణ-కోదాడరూరల్



మండల పరిషత్ జనరల్ నిధులు సుమారు 40 లక్షలు దుర్వినియోగం అయిన ఆరోపణల పై ఎంపీపీ చింతా కవిత రెడ్డి ని జిల్లా ఆడిట్ అధికారి సంతోష్ రావు, ఆర్డీవో సూర్యనారాయణ ప్రత్యేక అధికారులుగా గురువారం విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా అధికారులు పాత మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో అనుమతులు లేకుండా అక్రమంగా దుకాణాలను నిర్మించి ఆ దుకాణాలను కిరాయి ఇచ్చి మండల పరిషత్ నామవాత్రము కిరాయి చెల్లించి ఒక్కొక్కరి దగ్గర 15 వేల నుండి 20 వల వరకు వసూలు చేస్తున్నారని ఆరోపణల గురించి, అదేవిధంగా మండల పరిషత్ కి సంబంధించిన జనరల్ ఫండ్ నుండి ప్రతినెల సుమారు 40వేల రూపాయల కు పైగా దొంగ బిల్లులు పెట్టి సొంతానికి వాడుకున్నారని అభియోగాలపై ఎంపీపీ చింత కవితా రెడ్డిని ప్రశ్నించారు. అక్కడ ఉన్న ఎంపీటీసీల ఆరోపణలను అడిగి తెలుసుకున్నారు. ఎంపీటీసీ శంకర్ శెట్టి కోటేశ్వరరావు ఆరోపిస్తూ మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో స్థలాన్ని మరొకరికి దారా దత్తం చేసినట్లుగా వదిలేసి గోడ పెట్టారని తీర్మానం లేకుండా ఎలా చేస్తారని, అదేవిధంగా పాత మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటుచేసిన దుకాణాలు కిరాయిలు వేల ల్లో వసూలు చేస్తూ నామమాత్రంగా కిరాయిలని నామ మాత్రపు కిరాయిలు చూపిస్తున్నారని అన్నారు. అంతేకాకుండా ఒక్క బోరు వేయడానికి కూడా నిధులు కేటాయించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. దీనికి ఎంపీపీ మాట్లాడుతూ ఒకవేళ అంత వసూలు చేస్తే ఈ నాలుగు సంవత్సరాలు ఎందుకు ప్రశ్నించలేదని ఇప్పుడు ఎందుకు ప్రశ్నిస్తున్నారని అడిగారు. నాపై కావాలనే ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. అనంతరం దుకాణదారుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రత్యేక అధికారులు ఆర్డిఓ సూర్యనారాయణ, డీఏవో సంతోష్ బాబులు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం విచారణ పారదర్శకంగా చేపట్టామని విచారణ మూడు నాలుగు రోజులు కొనసాగుతుందని అనంతరం విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకుని వెళ్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి కృష్ణకుమారి శేషు, వైస్ ఎంపీపీ మల్లెల రాణి బ్రహ్మయ్య, ఎంపీడీవో విజయశ్రీ, ఎంపీటీసీలు క్రాంతికుమార్, సౌజన్య బాలకృష్ణ లిక్కి గురవమ్మ, మండల పరిషత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వెలవెలబోతున్న ప్రభుత్వ పాఠశాల

- తుంగతుర్తిలో బాలికల ఉన్న పాఠశాలలో 12 మంది విద్యార్థులు 6 గురు ఉపాధ్యాయులు

నవతెలంగాణ-తుంగతుర్తి



మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల పాఠశాల విద్యార్థులు లేక మూగబోయింది.విచిత్రం ఏమంటే మండల కేంద్రంలో ఒకే ఆవరణలో బాలుర,బాలికల పాఠశాలలు ఉన్నాయి.కానీ బాలుర పాఠశాలలో 300 కుపైగా విద్యార్థులు ఉంటే బాలికల పాఠశాలలో 12 మంది మాత్రమే విద్యార్థినులు ఉన్నారు.12 మంది విద్యార్థులకు ఆరుగురు ఉపాధ్యాయులు ఉండగా 300 పైగా విద్యార్థులు ఉన్న బాలుర పాఠశాలకు 15 పైగా ఉపాధ్యాయులు పనిచేస్తున్నారు.దీంతో బాలికల పాఠశాలలో విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉందని, ఎక్కువగా ఉన్న బాలుర పాఠశాలలో నుండి కొంతమంది విద్యార్థులను తమ పాఠశాలకు పంపించాలని బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, మండల విద్యాశాఖ అధికారిణి సంప్రదించిన ఫలితం లేదు.దీంతో 12 మంది విద్యార్థులకు మాత్రమే ఆరుగురు ఉపాధ్యాయులు విద్యా బోధన చేస్తున్నారు.ఇదేగాక తూర్పుగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 17 మంది విద్యార్థులు, బండరామారం జిల్లా పరిషత్ పాఠశాలలో 14మంది, కొత్తగూడెం జిల్లా పరిషత్ పాఠశాలలో 25 మంది విద్యార్థులు చదువుతున్నారు.ఇదేగాక మండలంలోని ప్రాథమిక పాఠశాలలో సైతం విద్యార్థుల సంఖ్య గణనీయంగా తగ్గిపోయింది. ప్రభుత్వం మాత్రం ప్రభుత్వ పాఠశాలల బలోపేతం కోసం మన ఊరు మనబడి పథకం కింద లక్షల రూపాయలు వెచ్చించి మౌలిక వసతులు కల్పించేందుకు కృషి చేస్తున్న, పాఠశాలలో విద్యార్థులు లేక వెలవెల బోతున్నాయి. ఉపాధ్యాయులు మాత్రం సబ్జెక్టుల వారీగా ఉన్న వారికి బోధించడానికి విద్యార్థులు లేకపోవడంతో తాము ఎవరికి బోధించాలని ఆలోచనలో పడ్డారు.కనీసం బదిలీలు అయినా ఉంటే విద్యార్థులు ఉన్న మరో పాఠశాలకు వెళ్లాలనే ఆలోచనలో ఉన్నారు.ఒకవైపు రాష్ట్ర ప్రభుత్వం గురుకులాలను పెద్ద ఎత్తున ఏర్పాటు చేయడంతో ప్రభుత్వ పాఠశాలలకు విద్యార్థులు చేరటానికి ఆసక్తిని కనపరచడం లేదు,విద్యార్థుల ప్రవేశం కోసం బడిబాట కార్యక్రమాలు చేపట్టిన ఉపాధ్యాయులు ఇంటింటికి తిరిగి పాఠశాలలో చేరాలని కోరిన విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి స్పందన కరువైంది.ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వం మధ్యాహ్న భోజన పథకంతో పాటు ఉచితంగా పాఠ్య పుస్తకాలు ఇవ్వడంతో పాటు రెండు జతల యూనిఫామ్ ఇస్తున్నారు.మరోపక్క ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఇంగ్లీష్ మీడియం బోధన ప్రవేశపెట్టి డిజిటల్ ద్వారా విద్యాబోధన కొనసాగిస్తున్న గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల వైపు కన్నెత్తి చూడకపోవడంతో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు లేక వెలవెల పోతున్నాయి అనడంలో సందేహం లేదు.నూతన ప్రభుత్వంలోనైనా ప్రభుత్వ పాఠశాలల పరిస్థితి మారుతుందా అని పలువురు ఆలోచిస్తున్నారు.

కెరియర్ అవేర్నెస్ ప్రోగ్రాంపై విద్యార్థుకు అవగాహన

నవతెలంగాణ-పెద్దవూర

పెద్దవూర జెడ్ పిహెచ్ఎస్ ఉన్నత పాఠశాల లో గురువారం ఇండియా లిట్రసి ప్రాజెక్ట్ సంస్థ అధినేత మన్మోహన్ విద్యార్థులకు కెరియర్ ఎవర్నెస్ ప్రోగ్రాం పై అవగాహన కల్పించారు. ఈ పథకం లక్ష్యం లో భాగంగా ఐదేళ్లలో 15 ఏళ్లు మరియు అంతకంటే ఎక్కువ వయస్సు గల 5.00 కోట్ల మంది అక్షరాస్యులు కాని వారిని కవర్ చేయడం లక్ష్యంగా పెట్టుకున్నామని అన్నారు. 2027 సంవత్సరానికి 1.00 కోట్ల మంది అభ్యాసకులు ఫౌండేషన్ అక్షరాస్యత మరియు సంఖ్యాశాస్త్రం ఎఫ్ఎల్ఎన్ కింద మాడ్యూల్లను ఉపయోగించి అందించడం, క్రిటికల్ లైఫ్ స్కిల్స్ వంటి వాటిపై అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు విద్యార్థులు వారి బలాలు మరియు బలహీనతల ఆధారంగా వారి ఉన్నత విద్య మరియు కెరీర్ అనుకూలతను అర్థం చేసుకోవడానికి సైకోమెట్రిక్గా పరీక్షించబడతారని అన్నారు. విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులకు డ్రోన్ కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్ అందించే వివిధ కోర్సుల గురించి 360-డిగ్రీల అవగాహనను అందిస్తున్నామన్నారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు వారి పిల్లల ఉన్నత చదువులు మరియు కెరీర్కు సంబంధించి వారి సందేహాలన్నింటినీ స్పష్టం చేయడానికి కెరీర్ గైడెన్స్ మరియు కౌన్సెలింగ్తో కూడిన వ్యక్తిగత ఇంటరాక్టివ్ సెషన్ అందించబడుతుందని తెలిపారు. ఉన్నత చదువులు మరియు కెరీర్లను ఎంచుకున్న తర్వాత వారికి లక్ష్యాన్ని నిర్దేశించే సెషన్. విద్యార్థులు కెరీర్, ఇంటర్న్షిప్లు, పీర్ ప్రెజర్, కాలేజీ జీవితం మొదలైన వివిధ అంశాలపై అవగాహన కల్పించామని తెలిపారు. ప్రోగ్రామ్ సెషన్లు ఇంటరాక్టివ్గా ఉంటాయని, ఇక్కడ విద్యార్థులకు అవసరమైన ఏవైనా సందేహాలు లేదా వివరణల గురించి నేరుగా అడిగే అవకాశం ఉందని అనుభవజ్ఞులైన విద్యావేత్తలచే కెరీర్ అవేర్నెస్ ప్రోగ్రామ్ నిర్వహించడం జరిగిందని తెలిపారు. ప్రధానోపాధ్యాయులు తరి రాము మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్తులో ఎటువంటి మార్గదర్శకాలు ఎంచుకోవాలో సూచించారు. ఈ కార్యక్రమంలో కెరియర్ గైడ్ సిరికొండ అజయ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న అక్రమ నిర్మాణాలు

నవతెలంగాణ-రాజాపేట

రాజపేట మండల కేంద్రంలో గత ఐదు సంవత్సరాల నుండి గ్రామపంచాయతీ పరిధిలో అక్రమాలు కొనసాగుతూనే ఉన్నాయి. ఫిర్యాదులు వచ్చినప్పటికీ చర్యలు తీసుకోవడం లేదు. ఈ విషయంలో నిర్లక్ష్యం తోపాటు మద్దతు పలకడంతో గత ఐదు సంవత్సరాలు అక్రమ నిర్మాణాలు తప్పుడు నిర్ణయాలు జరుగుతూనే ఉన్నాయి. ఈ విషయంపై సంబంధిత మండల జిల్లా అధికారుల సైతం పట్టించుకోకపోవడంతో ప్రజలు నాయకులు ఆందోళన చెందుతున్నారు. మండల కేంద్రమైన రాజాపేట లో గ్రామపంచాయతీ పరిధిలో జరుగుతున్న పొరపాట్లపై విచారణ జరపాలని చర్యలుతీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ఇటీవల జరిగిన అక్రమ నిర్మాణంలో స్పందించిన కార్యదర్శి రేకులపల్లి భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం కూల్చివేతలు చేపట్టారు.



తహసీల్దార్‌కు వినతి

నవతెలంగాణ -ఆలేరుటౌన్

దళితులమైన మమ్మల్ని మాయమాటలు చెప్పి మి భూములలో విమానాశ్రయం పడుతుందని, ప్రభుత్వం భూములు గుంజుకుంటుందని మీరు ఇప్పుడు అమ్ముకుంటే సొమ్ము చేసుకోవచ్చని మాయమాటలు చెప్పి, తమ భూములు టిఆర్ఎస్ నాయకులు కారు చౌకగా కాజేశారని ఆరోపిస్తూ, ఆలేరు పట్టణంలోని ఎస్సీ కాలనీకి చెందిన మహిళలు గురువారం తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. ఆలేరు, కొలనుపాక గ్రామ శివారు లోని సర్వే నెంబర్లలో 60 మందికి చెందిన 131 ఎకరాల ప్రభుత్వ భూమి సాగు చేసుకునేందుకు గతంలో ప్రభుత్వం ఇచ్చిందని ,మయ మాటలతో , బెదిరించి భూమిని చౌకగా కా చేశారని వినతిలో పేర్కొన్నారు .ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ప్రజావాణిలో దరఖాస్తులు అందజేశామని ఈ సందర్భంగా మహిళలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళల అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

సీపీఐ వ్యవస్థాపక దినోత్సవాన్ని జయప్రదం చేయండి

నవతెలంగాణ-మునుగోడు

పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతున్న సిపిఐ పక్షాన ప్రజలు నిల్వాలని సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం కోరారు గురువారం సిపిఐ కార్యాలయంలో జరిగిన మండల కౌన్సిల్ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. 10 సంవత్సరాలటిఆర్ఎస్ పాలనలో ప్రజా సమస్యలు పరిష్కరించడంలో పాలక ప్రభుత్వం విఫలమైందని అన్నారు అసెంబ్లీ ఎన్నికల్లో ఆ పార్టీకి ప్రజలు తగిన బుద్ధి చెప్పారని విమర్శించారు కొత్త ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చాలని సందర్భంగా కోరారు గ్రామాల్లోని పేద ప్రజలకు రేషన్ కార్డులు గృహలక్ష్మి పెన్షన్లు వెంటనే అర్హులను గుర్తించాలని కోరారు డిసెంబర్ 26న నిర్వహించేసిపిఐ 99 వ వ్యవస్థాపక దినోత్సవాన్ని వాడవాడల ఘనంగా నిర్వహించాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి చాపల శ్రీను ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి టి వెంకటేశ్వర్లు జిల్లా కౌన్సిల్ సభ్యులు సురిగి చలపతి మండల నాయకులు గోస్కొండ లింగయ్య బండమీది యాదయ్య పాండు ఈదులకంటి కైలాసం దుబ్బ వెంకన్న శంకర్ ఎండి జానీ దయాకర్ పుల్కర ఆంజనేయులుతదితరులు పాల్గొన్నారు



అంగన్వాడీ కేంద్రాల్లో అక్షరాభ్యాసం, అన్నప్రాసన

నవతెలంగాణ-అడవిదేవులపల్లి

పోషణ అభియాన్‌లో బాగంగా గురువారం అడవిదేవులపల్లి మండలకేంద్రంలోని అడవిదేవులపల్లి 4వ అంగన్వాడి కేంద్రం లో అన్నప్రాసన్న జిలకరకుంట తండాలో, అక్షరాభ్యాసం మొల్కచేర్ల అంగన్వాడి కేంద్రంలో హ్యాండ్ వాష్ డే,దూధ్యతండలో అక్షరాభ్యాస కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జలకరకుంటతండా ప్రాథమికపాశాల ప్రధానోపాధ్యాయులు కసయ్యా యాదవ్ ముఖ్య అధితిగా పాల్గొని అంగన్వాడి కేంద్రంలో పిల్లలకు ఆటపాటలతో బోధించే ప్రీప్రేమరి వలన పిల్లలకు సామాజిక ఎదుగుదలకు ఎంతగానో తోడ్పడుతుంది. అంతే కాకుండా ప్రభుత్వం చేపట్టిన ఆరోగ్యాలక్ష్మి పథకాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు, కిషోర్ బాలికలు,గర్భిణీ స్త్రీలు,బాలింతలు,అంగన్వాడి టీచర్స్ టీ.మనెమ్మ, డి.సరిత, రాణి,హేపర్స్ కళావతి,సునీత,రోజ పాల్గొన్నారు.



జగదీశ్‌రెడ్డికి వేలకోట్లు ఎక్కడివి..?

- **అసెంబ్లీలో మాజీ విద్యుత్ శాఖ మంత్రి పై విరుసుకుపడ్డ మునుగోడు ఎమ్మెల్యే**

నవతెలంగాణ-మునుగోడు

కిరోసిన్ దీపం కింద చదువుకొని, కిరాయి ఇంట్లో ఉన్న మాజీ విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్వర్ రెడ్డికి వేలకోట్ల సంపాదన ఎట్లా వచ్చింది అధ్యక్ష అంటూ మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అసెంబ్లీలో ధ్వజమెత్తారు. గురువారం అసెంబ్లీలో విద్యుత్ సమావేశం వాడి వే"డి"గా సాగింది . ఇసుక మాఫియా ,భూమాఫియా తో వేల కోట్లు సంపాదించి నాగారంలో, తుంగతుర్తిలో బంగ్లాలు కట్టిన కోట్ల రూపాయలు ఎక్కడి నుంచి వచ్చాయి అధ్యక్ష అంటూ అసెంబ్లీలో జగదీశ్వర్ రెడ్డి కి సవాల్ విసిరారు. బొగ్గు గనులు, బావులు ఉన్నచోట పెట్టవలసిన పవర్ ప్లాంట్లను 250 కిలోమీటర్ల దూరంలో పెట్టడంతో రవాణా సౌకర్యాలు భారం కావడంతో పాటు ప్రశాంతంగా ఉన్న ప్రాంతాలలో కలుషితం చేశారని మండిపడ్డారు . ఈ తప్పుడు నిర్ణయం ను ప్రభుత్వ దృష్టికి తీసుకుపోయి ఉంటే ఈ నష్టం జరిగేది కాదని అన్నారు. ప్రాజెక్టుల , పవర్ ప్లాంట్ , ఇరిగేషన్ ప్రాజెక్ట్స్ , రాష్ట్ర అభివృద్ధి కోసం , ప్రజల సంక్షేమం కోసం అప్పు చేస్తే తప్పులేదు కానీ అనవసరంగా కాళేశ్వరం ప్రాజెక్టు వద్దని చెప్పిన వినకుండా వాళ్ల కమిషన్ల కోసం ప్రాజెక్టులు కట్టి మిగులు బడ్జెట్ తో ఉన్న రాష్ట్రాన్ని అప్పులు చేసి అప్పుల కుప్పగా తయారు చేశారని మండిపడ్డారు . పర్మినెంట్ గా ఇక్కడనే అధికారంలో ఉంటామని కల కన్నా బిఆర్ఎస్ నాయకులకు ప్రజలు ఇచ్చిన షార్ట్ ట్రీట్మెంట్ తో మతిభ్రమించి ఏం మాట్లాడుతున్నారో అర్థం కావడం లేదు అధ్యక్ష అని అన్నారు. కోమటిరెడ్డి బ్రదర్స్ పార్టీ మారారు అని మాట్లాడుతున్న బిఆర్ఎస్ నాయకులకు కెసిఆర్ కాంగ్రెస్ లో రాజకీయ ప్రస్తావన మొదలుపెట్టి టిడిపికి , టిఆర్ఎస్ ఎట్లా వచ్చాడో మూడు పార్టీలు మారిన మాజీ సీఎం కేసీఆర్ చరిత్ర ను గుర్తు చేశారు. గత ప్రభుత్వంలో ప్రతిపక్షంలో ఉన్న సభ్యులకు సమస్యల మీద మాట్లాడేందుకు అడుగడుగునా అడ్డంకులు సృష్టించినా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిపక్షాలకు మాట్లాడే అవకాశం కల్పించాలని ప్రజాస్వామ్యాన్ని కాపాడే విధంగా వాళ్ల గొంతు నొక్కేయొద్దని అవకాశం కల్పిస్తే దయ్యాలు వేదాలు వల్లించినట్లు పది సంవత్సరాలు పాపాలు చేసి అక్రమంగా అడ్డదారుల్లో బిఆర్ఎస్ మంత్రులు, ఎమ్మెల్యేలు సంపాదించుకున్న అవినీతి సొమ్మును కక్కిస్తామని అన్నారు. మిగులు బడ్జెట్లో ఏర్పడిన రాష్ట్రంలో కనీసం జీతాలు ఇవ్వలేని పరిస్థితికి తీసుకువచ్చినది ఎవరు అధ్యక్ష అని ప్రశ్నించారు..? కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వం పేదల రాజ్యం రాజ్యంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నెరవేర్చి ఆర్థిక సంక్షేమంలో ఉన్న తెలంగాణ రాష్ట్రం ను గాడిలో పెట్టే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయం ఉంటుందని ధీమా వ్యక్తం చేశారు.



ఎఫ్ఎల్ఎన్, ఉన్నతి, లక్ష్య, విషయంలో సూచనలు తప్పక పాటించాలి

- **సూచనలిస్తున్న జిల్లా విద్యాధికారి కే. అశోక్**

నవతెలంగాణ- నేరేడుచర్ల

ఎఫ్ ఎల్ ఎన్, ఉన్నతి, లక్ష్య విషయంలో తగిన సూచనలు పాటించాలని ఉపాధ్యాయులకు జిల్లా విద్యాధికారి అశోక్ కుమార్ సూచించారు. మండలంలోని దిర్శించర్ల ప్రాథమిక పాఠశాలలో ఎఫ్ ఎల్ ఎన్ వివరాలు మరియు ఉన్నత పాఠశాలలో జరుగుతున్న ఉన్నతి కార్యక్రమాన్ని పరిశీలించి తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పాఠశాలలో ఎఫ్ ఎల్ ఎన్ కార్యక్రమానికి సంబంధించిన చార్టును ప్రదర్శించాలని, ప్రతి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాఠ్యపుస్తకం, పీరియడ్ ప్లాన్, వర్క్ బుక్ లను సమాంతరంగా వాడాలన్నారు. తరగతి గదిలో పాఠ్య బోధన పీరియడ్ ప్లాన్ ప్రకారం జరగాలని, బోధన, అభ్యాసన, సామాగ్రి తప్పనిసరిగా వాడాలని, విద్యార్థుల కనీస సామర్థ్యాలైన చదవడం, రాయడం, మౌలిక గణిత భావనలు ప్రదర్శించేలా చర్యలు తీసుకోవాలన్నారు.పాఠశాల ఆవరణలో టాయిలెట్స్ మరియు పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ప్రతి విద్యార్థి వివరాలు యు డైస్, ఎఫ్ ఆర్ ఎస్ లలో తప్పక నమోదు అయి ఉండాలన్నారు. మధ్యాహ్న భోజనం పరిశుభ్రంగా, రుచికరంగా మెనూ ప్రకారం అందించేలా రిజిస్టర్ అప్డేట్ గా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి పానుగోతు. ఛత్రూ నాయక్, ప్రాథమిక, ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



నెమ్మికల్ సంత వేలం 41.41లక్షలు

నవతెలంగాణ- ఆత్మకూర్ఎస్

మండల పరిధిలోని నిమ్మికల్ సంత వేలంపాట గురువారం గ్రామపంచాయతీ కార్యాలయం అవరణ లో నిర్వహించారు. డి ఎల్ పి ఓ సాంబిరెడ్డి సమక్షంలో వేలం పాట నిర్వహించారు. ఇవాళ పాటలు నిమ్మి కళ్ళ కు చెందినబిజీగా సైదులు 41లక్షల 41వేయిల 516 రూపాయల కు దక్కించుకున్నారు.గత సంవత్సరం 36 లక్షల36వేల222 పాట కాగా ఈ ఏడాది 5లక్షల కు అదనంగా పెరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీఓ సంజీవయ్య, సర్పంచ్ గంపల దావీదు, ఎంపీటీసీ ఎడవల్లి ముత్తయ్య పంచాయతీ కార్యదర్శి హరికృష్ణ ,షమ్మీ, సుధాకర్ వేలంపాటదారులు పాల్గొన్నారు.



విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారం కోసం నేడు ప్రజావాణి

నవతెలంగాణ-సూర్యాపేట

పట్టణ,మండల పరిధిలో గల విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారం కోసం నేడు నిర్వహించే ప్రజావాణీ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని అసిస్టెంట్ డివిజనల్ ఇంజినీర్ ఎల్ శ్రీనివాస రావు గురువారం ఒక ప్రకటన లో తెలిపారు. వినియోగదారులు తమ పరిధిలో గల సంబధిత సెక్షన్ ఆఫీసర్ పరిధిలో గల సూర్యాపేట టౌన్ -1 సెక్షన్ లో జమ్మిగడ్డ 33/11కేవీ సబ్ స్టేషన్, సూర్యాపేట టౌన్‌బి2సెక్షన్ 33/11కేవీ సబ్ స్టేషన్ మిర్చియర్డ్ లో సూర్యాపేట రూరల్ సెక్షన్ వారు జమ్మిగడ్డ సుమంగళి ఫంక్షన్ హాల్ ఎదురుగా గల సెక్షన్ ఆఫీసులో వినియోగ దారులు హాజరై తమ సమస్యలు పరిష్కారం చేసుకోవాలని ఆయన పేర్కొన్నారు. ఈ ప్రజావాణి కార్యక్రమము ఉదయం 8:00 గంటల నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు నిర్వహించ బడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండింగ్ ఇంజనీర్ పాల్ రాజ్, డివిజనల్ ఇంజనీర్ శ్రీనివాసులు పాల్గొంటారని ఆయన పేర్కొన్నారు.

మిస్సింగ్ కేసు కథ సుఖాంతం

నవతెలంగాణ-భువనగిరిరూరల్

భువనగిరి మండలంలోని బండ సోమారం గ్రామంలో ఆన్ లైన్ గేమ్ ఆడి ఇంటి నుంచి పారిపోయిన చెరుకూరి ప్రసాద్ గురువారం హైదరాబాదులో దొరికినట్లు బంధువులు తెలిపారు. కాగా ఈ నెల 18 న తనచావుకు తండ్రే కారణమని సెల్ఫీ చేసి సోషల్ మీడియా మద్యామాల ద్వారా వివిధగ్రుపులలో పెట్టడం వలన సంచలనం గా మారింది. పోలీసులు, బందువుల గాలింపు లో అతను హైదారాబద్ యల్బి నగర్ కోర్టు వద్ద వుండగా సమాచారం మేరకు కుటుంబ సభ్యులు అతనిని ఇంటికి తీసుకుని వచ్చారు.

మెరిట్ విద్యార్థులకు న్యాయం చేయాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ

మెరిట్ విద్యార్థులకు న్యాయం చేయాలని జిల్లా ఎమ్మెల్యేలు మంత్రి ఉత్తంకుమార్ రెడ్డితో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి గురువారం వినతిపత్రం సమర్పించారు. పోలీసు ఉద్యోగుల భర్తీలో జీవో నెంబర్ 46 పై వినతి పత్రం ఇచ్చినట్లు ఎమ్మెల్యేలు తెలిపారు. జీవో నుంచి కోడ్ నెంబర్ 24 టీఎస్ఎస్పి నిర్వహించాలని కోరినట్లు తెలిపారు నిరుద్యోగుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని సిడి1 సీడీ 2 ప్రకారం ఫలితాలు ప్రకటించి మెరిట్ విద్యార్థులకు న్యాయం చేయాలని కోరారు. తప్పుడు ప్రశ్నలు తొలగించి మళ్లీ ఫలితాలు ఇవ్వాలని హైకోర్టు తీర్పును అమలు జరిగేలా చూడాలని, చాలా జిల్లాలో మిగిలిపోయిన ఖాళీలను భర్తీ చేయాలని కోరినట్లు తెలిపారు. వినతిపదిలా సమర్పించిన వారిలో జిల్లా ఎమ్మెల్యేలు బత్తుల లక్ష్మారెడ్డి, కుందూరు జై వీర్ రెడ్డి, పద్మావతి, బాలునాయక్, కుంభంఅనిల్ కుమార్ రెడ్డి, ఐలయ్య, మందుల సామ్యూల్‌లు ఉన్నారు.

గాదరి వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించాలి

నవతెలంగాణ-నూతనకల్

ఓటమిని జీర్ణించుకోలేక ప్రజాస్వామ్యంలో ప్రజలు ఎన్నుకున్న ప్రజా ప్రతినిధులను రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తుంగతుర్తి శాసనసభ సభ్యులు మందుల సామే ల్ పై తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే కిషోర్ కుమార్ చేస్తున్న అనుచిత వ్యాఖ్యానాలను కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్వాయి నాగరాజు గురువారం ఒక ప్రకటనలో ఖండించారు. తుంగతుర్తి ప్రజల తీర్పును గౌరవించకుండా అహంభావంతో అహంకారపూరితమైన మాటలు మాట్లాడడం సరైన పద్ధతి కాదని ఇకనైనా నీ అహంకారపూరిత మాటలు మానుకోవాలి అన్నారు. అతను అభివృద్ధి చేసి ఉంటే ఓటమికి గురికాకపోవని ఇప్పటికైనా ప్రజా తీర్పును గౌరవిస్తూ ప్రజల అభివృద్ధి సంక్షేమం కోసం కృషి చేయ డాని అలవాటు చేసుకోవాలని సూచించారు.

నిమోనియా నివారణపై అవగాహన

నవతెలంగాణ-అర్వపల్లి

చిన్న పిల్లలలో వచ్చే నిమోనియా వ్యాధిని వ్యాధిపై మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ మణిదీప్ అంగన్వాడి ఆశ వర్కర్లకు ప్రత్యేక అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిమోనియా వ్యాధిని చిన్నపిల్లలు గుర్తించి ఆ పిల్లలకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి పంపించాలన్నారు. కరోనా వచ్చే అవకాశముందని ప్రజలు అందరు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సి హెచ్ఓఎల్ చరణ్, వాణీ చ గౌతమి వశ్రిత సంధ్యారాణి ఏఎన్ఎంలు, ఆశాలు పాల్గొన్నారు.

విద్యుద్ఘాతంతో ఆవు మృతి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

కోతులు వెంబడించడంతో ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తో సుడితో ఉన్న ఆవు మృతి చెందిన సంఘటన ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో గురువారం చోటుచేసుకుంది. రైతు రుద్దురు కొమరయ్య తెలిపిన వివరాల ప్రకారం వ్యవసాయ క్షేత్రం వద్ద ఆవు మేతమేస్తుండగా కోతులు తరిమినట్లు, ట్రాన్స్ఫార్మర్ కు తగిలి అక్కడికక్కడే మృతి చెందినట్లు చెప్పారు. ఆవు ఖరీదు 80 వేల రూపాయలు విలువ ఉంటుందని, 8 నెలల సుడికి ఉన్నదని రైతు కన్నీరు మున్నీరయ్యారు. ప్రభుత్వం నుండి ఆర్థిక సహాయం ఇప్పించాలని అధికారులను వేడుకున్నారు.

విద్యుత్ గ్రీవెన్స్‌డే కు 17 ఫిర్యాదులు

నవతెలంగాణ-కోదాడరూరల్

పట్టణంలోని సబ్ స్టేషన్ లో నిర్వహించిన విద్యుత్ వినియోగదారుల గ్రీవెన్స్ డే కు 17 ఫిర్యాదులు అందినట్లు డిఈ వెంకట కృష్ణయ్య గురువారం తెలిపారు. వీటిలో ముఖ్యంగా అకౌంట్స్ కు సంబంధించినవి 14, కాగా లైన్ షిఫ్టింగ్ కు సంబంధించిన ఫిర్యాదులు మూడు వచ్చినట్లు తెలిపారు.వినియోగదారుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. విద్యుత్ కు సంబంధించిన సమస్యలను పరిష్కరించుకునేందుకు గ్రీవెన్స్ డే వినియోగదారులకు చక్కటి అవకాశమని ప్రతి ఒక్కరు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఏవో రజనీ, దేవి ఏఈ మల్లెల శ్రీనివాసరావు, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

బొలేరో ఢీకొని వ్యక్తి దుర్మరణం

నవతెలంగాణ-చింతపల్లి

బొలేరో ఢీకొట్టడంతో వ్యక్తి మృతి చెందిన సంఘటన గురువారం చింతపల్లి మండలంలోని కురుమేడు గేటు, భాగ్యమ్మ ఫంక్షన్ హాల్ సమీపంలో కురుమేడు గ్రామానికి చెందిన పోలమోని వెంకటేష్ 58 హమాలి వృత్తి చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. సాయంత్రం దాదాపు ఏడున్నర గంటలకు సమయంలో రోడ్డు వెంబడి తన స్వగ్రామమైన కురుమేడుకు వస్తుండగా చింతపల్లి నుండి హైదరాబాద్ కు వెళ్తున్న బుల్లోరా వాహనం వేగంగా ఢీకొట్టడంతో అక్కడికక్కడే మరణించినట్లు స్థానికులు తెలిపారు. మృతునికి ఇద్దరు కుమార్తెలు, ఇక్కడనే ఉన్నట్లు సమాచారం తెలిపారు. గతంలో భార్య కుమారుడు చనిపోయినట్లు స్థానికులు సమాచారం తెలిపారు.

సీపీఐ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

నవతెలంగాణ-రాజపేట

సీపీఐ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని ఆ పార్టీ జిల్లాకార్యవర్గసభ్యులు కొల్లూరు రాజన్న కోరారు. గురువారం స్థానిక పార్టీ కార్యాలయంలో కౌన్సిలింగ్ సమావేశం ఇంజక్షన్ హేమలత అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈనెల 26వ తేదీన పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎండి దస్తగిరి ,ఏఐటీయూసీ మండల కార్యదర్శి మూలపోచయ, మంగ ఐలయ్య రాజయ్య, మూల హరినాథ్, జంగా అంజయ్య, జెల్ల వెంకటయ్య, జి రాములు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనం తనిఖీ

నవతెలంగాణ- రాజాపేట

రాజపేట మండలం రఘునాథపురం ప్రాథమిక పాఠశాలలో గురువారం గ్రామ సర్పంచ్ గాడిపెల్లి శ్రావణ్ కుమార్, చిన్న గౌరాయపల్లి ఉపసర్పంచ్ గంజి పాండురంగం విద్యార్థులకు పెట్టే మధ్యాహ్న భోజనం ఆహార పదార్థాలను సర్పంచ్ ఉపసర్పంచ్ అకస్మాత్తుగా తనిఖీ చేశారు. అనంతరం విద్యార్థులకు రోజు పెట్టే మధ్యాహ్న భోజనం ఆహార పదార్థాల మెనూ వాటి రుచులను ఎలా ఉన్నాయని అడగగా చాలా బాగున్నాయని సంతృప్తిగా ఉన్నాయని తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఉప సర్పంచ్ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు మాధవ రెడ్డి కి టీచర్ల బృందానికి ప్రత్యేక అభినందనలు తెలిపారు.

'అధికారం కోల్పోయినా.. అహంకారం తగ్గలే'

నవతెలంగాణ-తిరుమలగిరి



అధికారం కోల్పోయిన అహంకారం తగ్గలేదని తిరుమలగిరి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పేరాల వీరేష్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దొంగ నోట్ల దొంగ, గంజాయి స్మగ్లర్ అరాచక నయీమ్ వారసుడు గాదరి కిషోర్ బుధవారం జరిగిన బి ఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో అధికారం కోల్పోయిన మతిభ్రమించి అహంకారంతో ఇంకా తనే ఎమ్మెల్యే అన్నట్లుగా మాటల తీరు తన రౌడీ స్వభావానికి నిదర్శనంగా నిలిచాయన్నారు. భారీ మెజార్టీతో తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అధికారాన్ని ఇచ్చింది తుంగతుర్తి నియోజకవర్గంలో ఎన్నడూ లేని అత్యధిక మెజార్టీతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మందుల సామెల్ ను ప్రజలు ఆశీర్వదించారన్నారు. ప్రజ తీర్పును గౌరవించకుండా తెలంగాణ తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పైన అనుచిత వ్యాఖ్యలు చేస్తూ తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ పైన మధ్యంతర బై ఎలక్షన్ వస్తాయి తదుపరి నేనే ఎమ్మెల్యే అంటూ ప్రజా తీర్పును ప్రజాస్వామ్యాన్ని గౌరవించకుండా రెచ్చగొట్టే మాటలు మాట్లాడిన గాదరి కిషోర్ మాటలను కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. 9 సంవత్సరాల బి ఆర్ ఎస్ పాలనలో ఈ ప్రాంతంలో ప్రశ్నించిన వారిపై దాడులు చేస్తూ, అవినీతి అక్రమాలు, భూదందాలు, ఇసుక దందాలు, దళిత బందులో అక్రమాలు చేసి తన బినామీలకు వందల కోట్ల రూపాయలు కట్టబెట్టి నియోజకవర్గాన్ని నిలువునా దోపిడీ చేసి ఈ ప్రాంతాన్ని ఎడారిగా మార్చిన గాదరి కిషోర్ వచ్చే రోజుల్లో తుంగతుర్తి ప్రజలు తుంగతుర్తి నియోజకవర్గ పొలిమేరలో కూడా నిన్ను అడుగు పెట్టనివ్వరన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ పట్టణ అధ్యక్షులు పేరాల వీరేష్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావత్ జిమ్మిలాల్,సీనియర్ నాయకులు సుంకరి జనార్ధన్, కందుకూరి లక్ష్మయ్య, పట్టణ ఉపాధ్యక్షులు చింతకాయల సుధాకర్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు బందెల రవి, ఎస్టి సెల్ మండల అధ్యక్షులు ప్రేమ్ ప్రసాద్, ఒకటవ వార్డు కౌన్సిలర్ భాస్కర్, సర్పంచ్ రామోజీ, జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సజ్జన్ కుమార్, మున్సిపాలిటీ నాయకులు కన్నెబోయిన మల్లయ్య, పత్తేపురం సుధాకర్, బైరబోయిన నరసింహ, బోండ్ల వంశి, దాచేపల్లి వెంకన్న కిషన్ నాయక్ పోతరాజు సుదర్శన్ పానుగంటి గణేష్ కొడరీ వెంకన్న వీరు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ డీఏలను వెంటనే విడుదల చేయాలి

నవతెలంగాణ-మోతే

గత ప్రభుత్వ పాలన లో ఉన్న పెండింగులను వెంటనే విడుదల చేయాలని టి ఎస్ యు టి ఎఫ్ జిల్లా కార్యదర్శి చింత రెడ్డి వీరారెడ్డి నూతన ప్రభుత్వాన్నిడిమాండ్ చేశారు గురువారం మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఆ సంఘం కార్యవర్గ సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఉపాధ్యాయుల సమస్యలైనటువంటి సిపిఎస్ రద్దు ఫీజు రియంబర్స్మెంట్ మెడికల్ బిల్లు జిపిఎస్ లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు ఈ సందర్భంగా నూతన కమిటీ ని ఎన్నుకున్నారు అధ్యక్షులుగా ఏ సీనయ్య ప్రధాన కార్యదర్శిగా డి నరేందర్ ఉపాధ్యక్షులుగా కే సాయిరాం పి కనకయ్య కోశాధికారిగా శ్రీనివాస్ కార్యదర్శులుగా పల్లెటూరు ప్రసాద్ డి రఘునాయక్ బి వీరన్న కన్వీనర్ గా సి హెచ్ నరసయ్య మహిళా కన్వీనర్ గా ఎం శోభారాణి క్రీడా కన్వీనర్ గా బి సైదులు సంస్కృతిక కన్వీనర్ గా లక్ష్మీనారాయణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు ఈ కార్యక్రమంలో జి వెంకటయ్య సి హెచ్ పాపిరెడ్డి పాల్గొన్నారు

ఓడినా ఆహంకారం తగ్గలేదు

ఎస్సీ సెల్ అధ్యక్షుడు బరపటి ఉపేందర్

నవతెలంగాణ-మద్దిరాల

ఇటీవలే జరిగిన శాసన సభ ఎన్నికల్లో తుంగతుర్తి నియోజక వర్గ చరిత్రలో ఎప్పుడు లేని విధంగా యాభై వేల పై చిలుకు ఓట్ల మెజారిటీతో మందుల సామేల్ ను గెలిపించిన తుంగతూర్తి నియోజక వర్గ ప్రజలు గాదరి కిశోర్ కుమార్ కు బుద్ధి చెపితే ఓటమిని జీర్ణించుకోలేక మందుల సామేల్ ను అవమాన పరిచే విధంగా మాట్లాడిన కిశోర్ కుమార్ ను దళిత బిడ్డలు నియోజక వర్గంలో తిరగకుండా చేస్తామని మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు బరపటి ఉపేందర్ హెచ్చరించారు.తాను చేసిన అక్రమాలను ,భూ దందాలు, అక్రమ ఇసుక దందా,దాడులు లాంటి ఎన్నో అగాయిత్యాలు చేసిన కిశోర్ కుమార్ ను గమనించిన ప్రజలు సరైన సమయంలో తగిన బుద్ది చెప్పారని అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నీ విమర్శించే స్థాయి కిశోర్ కుమార్ లేదని దొంగనోట్ల చెలామణి లో కిశోర్ కుమార్ పైన్నే ఆరోపణ వచ్చిందని అది గుర్తుకు తెచ్చుకోవాలని అన్నారు.ఓటమి పై సమీక్ష చేసుకొని తాను చేసిన తప్పును సరిచేసుకోవాలి తప్ప ఇతరుల పై అభాండాలు వేస్తే బుద్ధి చేపుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా నాయకులు కొమ్ము అంజయ్య, కొమ్ము వెంకన్న ,సుంచు విజయ్, పాల్వాయి సురేష్, అజయ్,సుంచూ మధు, లక్ష్మణ్, ఎడవెల్లి సంతోష్, సురారపు అవిలేను, అంచు మహేష్, మధు, సూరారపు లలేజర్, సురారాపు మహేష్, రవి తదితరులు పాల్గొన్నారు.

ఎంపిఎల్ కంపెనీ విస్తరణకు అనుమతులు ఇవ్వొద్దు

నవతెలంగాణ-చిట్యాలటౌన్



చిట్యాల మండలంలోని పిట్టంపల్లి గ్రామ సమీపంలో ఉన్న ఎం పి ఎల్ కంపెనీ విస్తరణ పనులు ఆపేయాలని నల్లగొండ జిల్లా కాలుష్య నియంత్రణ మండలి అధికారి సురేష్ బాబుకు గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం అధ్యక్షుడు బై కానీ నాగరాజు యాదవ్ వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కంపెనీ వల్ల వచ్చే వ్యర్థాల వల్ల చుట్టూ ప్రక్కన ఉన్నటువంటి 10 గ్రామాల ప్రజలు దుమ్ము ధూళి వాయు కాలుష్యంతో పాటు జలాలు కలుషితమవుతున్నాయి అందువల్ల ఈ కంపెనీ విస్తరణ పనులకు అనుమతి ఇవ్వవద్దని కోరారు. ఈ కార్యక్రమంలో ఏర్పుల శ్రీశైలం, దుర్గం లింగస్వామి, మద్యపురం శ్రీశైలం, దోటి అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేత

నవతెలంగాణ- చిట్యాల టౌన్

వెలిమినేడు మండల సాధన సమితి అధ్యక్షుడు పోలగోని శివప్రసాద్ గురువారం హైదరాబాద్ ఎమ్మెల్యే క్వార్టర్స్ లో ఎమ్మెల్యే వేముల వీరేశంను కలిశారు. వెలిమినేడులో ఇండస్ట్రీయల్ పార్క్ కు సేకరించిన అసైన్డు, పట్టా భూములను పరిరక్షించాలని, వెలిమినేడును మండలంగా ఏర్పాటు చేయాలని, ఎంపీఎల్ కంపెనీ విస్తరణను ఆపాలని కోరుతూ ఆయన వినతిపత్రం అందజేశారు. ఈ సమస్యల పై సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే అన్ని సమస్యలను పరిష్కరిస్తానని హామీనిచ్చారు. ఈ సందర్భంగా శివప్రసాద్ ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపారు.

ఆడిట్ రికార్డులను సిద్ధం చేసుకోవాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్

మండలంలోని ప్రతి గ్రామ పంచాయతీకి సోషల్ ఆడిట్ సిబ్బంది ఆడిట్ చేయడానికి వస్తున్నందున పంచాయతీ కార్యదర్శులు ఆడిట్ రికార్డులను సిద్ధం చేసుకోవాలని ఎంపీడీవో గార్లపాటి జ్యోతిలక్ష్మి అన్నారు. గురువారం మిర్యాలగూడ మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులకు, ఫీల్డ్ అసిస్టెంట్లకు, టెక్నికల్ అసిస్టెంట్లతో నిర్వహించిన సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. గ్రామాల్లోని నర్సరీల్లో బ్యాగుల్లో మట్టిని నింపి విత్తనాలు వేయాలన్నారు. హరితహారంలో భాగంగా నాటిన మొక్కలు చనిపోతే వాటి స్థానంలో కొత్త మొక్కలను నాటాలన్నారు. ప్రతి నర్సరీలకు వన సేవక్‌లను నియమించి అన్ని మొక్కలకు నీటిని పోసి సంరక్షించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీవో టి.వీరారెడ్డి, ఈసీ కళావతి, పర్యవేక్షకులు పి.కరుణాకర్‌రావు, కార్యాలయ సిబ్బంది, 'పంచాయతీ కార్యదర్శులు, ఉపాధిహామి సిబ్బంది, టీఏలు, ఎఫ్‌లు పాల్గొన్నారు.